Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, సెప్టెంబరు 1, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఆరో రోజూ వైష్ణో దేవి యాత్ర నిలిపివేత..
## పర్యాటకుల అడ్వాన్సులు వాపసు

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని వైష్ణో దేవి యాత్రా మార్గంలో ఎడతెరిపిలేకుండా వర్షం కురవడానికితోడు, అసురక్షిత పరిస్థితులు ఏర్పడిన కారణంగా వైష్ణో దేవి యాత్రను ఆరవరోజు (ఆదివారం) కూడా నిలిపివేశారు. ఈ పరిస్థితుల దృష్ట్యా మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్ర బోర్డు (ఎస్ఎంబీడీఎస్‌బీ)భక్తులు ఈ సమయంలో చేసిన అన్ని బుకింగ్‌లను రద్దు చేస్తూ, వారి సొమ్మును తిరిగి చెల్లించనున్నట్లు ప్రకటించింది.



# కాళేశ్వరంపై సీబీఐ: సీఎం రేవంత్

**ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై సమగ్ర విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**

**అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ అనంతరం సీఎం రేవంత్ ప్రకటన**

**కమీషన్లు దండుకునేందుకు తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని ఆరోపణ**

**బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని వెల్లడి.. కేసీఆర్, హరీశ్, ఈటల సహా అధికారులే బాధ్యులని స్పష్టీకరణ**

**కేసీఆర్ దోపిడీ దొంగగా మారి రూ. లక్ష కోట్ల తెలంగాణ సొత్తు దోచుకున్నారని ధ్వజం**

**కేసీఆర్, ఆయన కుటుంబానికి ఫాంహౌస్‌లు,మీడియా సంస్థలు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీత**

**అర్ధరాత్రి 1:40 గంటల వరకు నివేదికపై కొనసాగిన చర్చ**

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలు, ప్రజాధనం దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై విచారణను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో అంతర్‌రాష్ట్ర అంశాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలు, ఏజెన్సీలు పాలుపంచుకున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం, ఫైనాన్సింగ్‌లో వ్యాప్కోస్ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, పీఎఫ్‌సీ, ఆర్ఈసీ వంటి ఆర్థిక సంస్థలు పాలుపంచుకున్నందున సీబీఐకి విచారణ అప్పగించడం సముచితమని తమ ప్రభుత్వం భావిస్తుందన్నారు. శాసనసభలో ఆదివారం జరిగిన 'కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, జస్టిస్ పీసీ ఘోస్ విచారణ కమిషన్ నివేదిక'పై జరిగిన సుమారు తొమ్మిదిన్నర గంటలపాటు జరిగిన సుదీర్ఘ చర్చకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. ఆదివారం అర్ధరాత్రి 1:40 గంటల వరకు సాగిన శాసనసభ చర్చలో సీఎం రేవంత్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు.

### లోతైన దర్యాప్తు అవసరం..

'తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ (సీఓఐ)ను నియమించింది. విచారణ కమిషన్ తన నివేదికను ఈ ఏడాది జూలై 31న ప్రభుత్వానికి సమర్పించింది. గత నెల 4న జరిగిన మంత్రిమండలి సమావేశం ఈ నివేదికను ఆమోదించింది. తదుపరి చర్చ జరిపేందుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కేబినెట్ చేసిన తీర్మానం ప్రకారం ఈ నివేదికపై శాసనసభలో చర్చ జరిగింది. పీసీ ఘోష్ విచారణ కమిషన్ నివేదికలో క్రిమినల్ చర్యలకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలను గుర్తించింది. నిర్లక్ష్యం, దురుద్దేశం, ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను తొక్కిపెట్టడం, ఆర్థిక అవకతవకల వంటి అంశాలను ప్రస్తావించింది. మూడు బ్యారేజీల నిర్మాణంలో తప్పు జరిగిందని.. అసలు ప్రణాళిక లేదని కమిషన్ తేల్చిచెప్పింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ లోపాలు కారణమని తేలింది. నాణ్యత,



నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు ఏర్పడ్డాయని ఎన్‌డీఎస్ఏ గుర్తించింది. ఈ అంశాలన్నింటిపై లోతుగా, మరింత సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని ఎన్‌డీఎస్ఏ విచారణ కమిషన్ నివేదికలు స్పష్టం చేశాయి' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### కాంట్రాక్టర్ల కోసమే మేడిగడ్డకు మార్పు

'కేసీఆర్ ఆదేశాల మేరకే మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణానికి వ్యాప్కోస్ నివేదిక ఇచ్చింది. లిఫ్టులు, పంపుల సంఖ్య పెరగడంతోనే ప్రాజెక్టు అంచనా వ్యయం పెరిగింది. కాంట్రాక్టర్ల కమీషన్లకు తలొగ్గి నిర్మాణ లోపాలపై కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో

(మిగతా 2వ పేజీలో)



## బీసీల రిజర్వేషన్లకు
# ఆమోదం

### మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులకు ఆమోదం

**బిల్లులను ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**నాలుగు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ**

**మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం**

**పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం**

**అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం**

**ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణ బిల్లుకు శాసనసభ ఆమోదం**

**ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు బిల్లుకు శాసనసభ ఆమోదం**

హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. ముందుగా మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ లో

(మిగతా 2వ పేజీలో)

## నీటి లభ్యత కోసమే మేడిగడ్డకు..: హరీశ్



**సీడబ్ల్యూసీ, నిపుణుల కమిటీ, రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీలన్నీ అదే చెప్పాయి**

**మహారాష్ట్ర ప్రభుత్వం కూడా తుమ్మిడిహెట్టికి ఒప్పుకోలేదు**

**పోలవరం 10 సార్లు కూలితే ఎన్‌డీఎస్ఏ ఎందుకు రాలేదు**

**మేడిగడ్డలో కూలిన చోట మరమ్మతులు చేస్తే సరిపోతుంది**

**శాసనసభలో మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్: తుమ్మిడిహెట్టి వద్ద ప్రతిపాదించిన ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో కృషి చేశామని.. మహారాష్ట్ర ప్రభుత్వంతోపాటు సీడబ్ల్యూసీ, నిపుణుల కమిటీ, ఇతర సంస్థలన్నీ ఆ ప్రాజెక్టుకు ఒప్పుకోకపోవడం వల్లే దానిని మేడిగడ్డకు మార్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో ఆదివారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు గల కారణాలను వివరించే

(మిగతా 2వ పేజీలో)




## డిక్లరేషన్ కాదు..
## డెడికేషన్ కావాలి: కేటీఆర్

### స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే రిజర్వేషన్ బిల్లు

**ఆర్డినెన్స్‌నే ఆమోదించని గవర్నర్.. బిల్లును ఓకే చేస్తారా?**

**ప్రధాని, రాహుల్‌గాంధీ అరగంట చర్చిస్తే రిజర్వేషన్లు వస్తాయి**

**శాసనసభలో మున్సిపల్ చట్టసవరణ బిల్లుపై చర్చలో కేటీఆర్**



## లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. "కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 87,449 కోట్లు

(మిగతా 2వ పేజీలో)

# కాళేశ్వరం నిర్ణయాలన్నీ కేసీఆర్‌వే!

**ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకునే స్వేచ్ఛ సర్కారుకు ఉంది**

**రాజకీయ కార్యనిర్వాహకుడిగా కాకుండా పాలనాఅధికారిగా వ్యవహరించారు**

**మంత్రివర్గ ఆమోదం లేకుండానే బరాజ్‌ల నిర్మాణానికి అనుమతులు**

**దురుద్దేశంతో అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు**

**నీటి నిల్వకు వాడడంతోనే బరాజ్‌ల వైఫల్యం**

**జస్టిస్ ఘోష్ నివేదికలో స్పష్టీకరణ**

**నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సర్కారు**



హైదరాబాద్: ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు రీఇంజనీరింగ్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టాలని, అందులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను నిర్మించాలని తీసుకున్న నిర్ణయం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరిదేనని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ తేల్చి చెప్పింది. 'ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీఇంజనీరింగ్‌ను సాకుగా చూపి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలన్న ఆలోచన ఆయనదే. ప్రాజెక్టు అంకురార్పణ దశ నుంచి ప్రతి నిర్ణయాన్ని ఆయనే స్వయంగా తీసుకున్నారు. డీపీఆర్‌ల తయారీ వ్యాప్కోస్‌కు అప్పగింత, తుది డీపీఆర్ అందకముందే అంచనాలను తయారు చేసి ఆమోదించడం, బరాజ్‌లలో నీరు నిల్వ చేయాలని ఆదేశించడం, కాంట్రాక్టర్లకు అనుచిత లబ్ధి కలిగించేలా నిబంధనలు మార్చాలని ఆదేశించడం వెనక ఆయన

(మిగతా 2వ పేజీలో)



## బంధం బలోపేతమే లక్ష్యం

**పరస్పర విశ్వాసం, గౌరవంతో సరిహద్దు**

**సమస్యలను పరిష్కరించుకోవాలని నిర్ణయం**

**ద్వైపాక్షిక ఒప్పందాలను మరింత ముందుకు తీసుకెళ్దాం**

**మన సహకారం ఇరుదేశాల 280 కోట్ల ప్రజల సంక్షేమంపై ఆధారపడింది**

**తియాంజిన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీలో ప్రధాని వ్యాఖ్య**

**భారత్, చైనా వాణిజ్యం సహా కీలక ద్వైపాక్షికాంశాలపై ఇరునేతల సుదీర్ఘ మంతనాలు**

**నేడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ విడిగా సమావేశంకానున్న మోదీ**

వాయిస్ టుడే

సోమవారం,
సెప్టెంబరు 1, 2025

# బీసీల రిజర్వేషన్లకు ఆమోదం

42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంది. మంత్రి సీతక్క ముందుగా మున్సిపల్, తర్వాత పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది. అనంతరం వాటి గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రసంగిస్తూ ఆర్థిక అసమానతలు తొలగాలంటే ఉపాధి కూడా ఉండాలని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉండటం వల్లే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు తెచ్చామన్నారు. 2018లో పంచాయతీరాజ్ చట్టంలో 50 శాతం రిజర్వేషన్లపై సీలింగ్ పెట్టామని అన్నారు. ఏ రాష్ట్రంలో రిజర్వేషన్లపై సీలింగ్ విధిస్తూ చట్టాలు లేవని పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న సీలింగ్ను సవరించేందుకు మళ్లీ బిల్లు ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 50 శాతం సీలింగ్ను తొలగించే సవరణ బిల్లు తీసుకువచ్చామన్నారు. ముందుగా తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధన సవరణ బిల్లుపై చర్చ జరిగింది. చర్చ జరుగుతున్నందున ఆర్డినెన్స్ కుదరదని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. సెషన్స్ ఉన్నప్పుడు బిల్లు రూపంలో తీసుకొచ్చే అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సీపెక్స్ సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల సిఫారసుకు చర్యలు చేపట్టామన్నారు.

### నాలుగు బిల్లులకు శాసనసభలో ఆమోదం:

మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. అలాగే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణ బిల్లు, ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

### బీసీ వర్గాలకు ఇది చారిత్రాత్మక విజయం: మంత్రి సీతక్క

తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. అందులో మా నాయకుడు రాహుల్ గాంధీ సూచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీల నాయకత్వంలో తాము తెలంగాణ శాసన సభలో తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లు-2025 ను గర్వంగా ప్రవేశపెట్టామన్నారు. ఈ బిల్లు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బిసిలు) కు 42 శాతం రిజర్వేషన్లను నిర్ధారిస్తుంది. గతంలో బిసిలు కేవలం 23శాతం రిజర్వేషన్లకు పరిమితం చేయబడ్డారని, ఇది వారి జనాభా నిష్పత్తిని ప్రతిబింబించలేదన్నారు. మన ప్రజా ప్రభుత్వం బిసిల వెనుకబాటుతనాన్ని అంచనా వేయడానికి ఇంటింటికీ సమగ్ర కుటుంబ సర్వే, శాస్త్రీయ కుల గణనను నిర్వహించింది. అంకితమైన కమిషన్ సిఫార్సుల ఆధారంగా, బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అందించడానికి మేము తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285 ఎని సవరించామన్నారు. ఈ బిల్లు కేవలం రిజర్వేషన్ల గురించి మాత్రమే కాదని, ఇది బీసీలకు సాధికారత కల్పించడం, వారి గొంతుకను వినిపించడం, స్థానిక పాలనలో వారి సరైన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడం వైపు ఒక విప్లవాత్మక అడుగు అన్నారు. ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం బీసీ వర్గాలకు ఇది చారిత్రాత్మక విజయమని మంత్రి సీతక్క తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

### పూర్తిస్థాయిలో గ్రూప్-1, 2, 3 నియామకాలు: దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

గ్రూప్-1, 2, 3 నియామకాలు పూర్తిస్థాయిలో భర్తీ చేస్తున్నామని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బిల్లులో ఉన్న విషయాలు మాత్రమే మాట్లాడాలని, ఎక్కడా నిధుల పరంగా ఇబ్బంది లేకుండా చూస్తామని, కావాల్సినంత మేర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఆనాడు కలెక్టరేట్లు కట్టేసి వదిలేశారని, కాంట్రాక్టర్లకు డబ్బులు కూడా ఇవ్వలేదని అన్నారు. సిబ్బంది అవసరం ఉన్నచోట తప్పకుండా ఏర్పాటు చేస్తామని, ఎక్కడ అవసరం ఉన్నా పార్టీలకతీతంగా అందిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

### నో ఎల్ఆర్ఎస్ నో కాంగ్రెస్ రాకుండా చూసుకోండి: హరీశ్‌రావు

నో ఎల్ఆర్ఎస్ నో కాంగ్రెస్ అనే పరిస్థితి వస్తుందని సభలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణ ప్రగతి కింద నెలనెలా మున్సిపాలిటీలకు డబ్బులిచ్చేవాళ్లమని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పట్టణ ప్రగతి నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆనాడేమో కాంగ్రెస్ వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ అన్నారని, ఇప్పుడేమో డబ్బులు కట్టాల్సిందేనని ప్రజల వద్ద వసూలు చేస్తున్నారని విమర్శించారు. నో ఎల్ఆర్ఎస్ నో కాంగ్రెస్ అనే పరిస్థితి వస్తుందని, తమ ప్రభుత్వం వచ్చినప్పుడు ఎల్ఆర్ఎస్ జీవో తెచ్చామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు ఖర్చు పెడతామని చెప్పామని, ఎల్ఆర్ఎస్ ద్వారా ఎంత డబ్బు వచ్చిందో, మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంత ఇచ్చారో చెప్పాలని కోరారు. వచ్చిన డబ్బు ఎంత..పట్టణాభివృద్ధి సంస్థలకు ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలన్నారు. రాష్ట్రం ప్రభుత్వం నుంచి పైసా కూడా మున్సిపాలిటీలకు ఇవ్వట్లేదని, కనీసం ప్రజలు కట్టిన డబ్బును ఆయా మున్సిపాలిటీలకు ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలన్నారు. కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం కాదని, ఉన్న వాటికి ఏం చేస్తున్నారో కూడా ఆలోచించాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

## నీటి లభ్యత కోసమే మేడిగడ్డకు..: హరీశ్

ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పలుమార్లు హరీశ్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు అడ్డు తగిలారు. ఒక సమయంలో హరీశ్‌రావుకు స్పీకర్ మైక్ కట్ చేసి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మాట్లాడే అవకాశం ఇవ్వడంతో బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు జోక్యంతో హరీశ్‌రావుకు స్పీకర్ కొంత సమయం ఇచ్చారు. నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర ఒప్పుకోకపోవడం, చాప్రాల్ అభయారణ్యం ఉండటం వంటి కారణాలతోనే తమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు ముందుకు సాగలేదని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ స్వయంగా మహారాష్ట్ర సీఎంను కలిసినా ఫలితం లేకపోయిందని చెప్పారు. అప్పటి కేంద్ర మంత్రి ఉమాభారతి రాసిన లేఖలోని మూడో పేజీలో తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. 2009 నుంచి 2014 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి వద్ద తట్టెడు మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నించారు. 'తమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చినప్పుడు నీళ్ల ప్రవాహం ఎలా పెరిగింది అని మంత్రి జూపల్లి అంటున్నారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు 116 కిలోమీటర్ల దూరం ఉండగా, మధ్యలో మహారాష్ట్రలోని 16 వాగులు, తెలంగాణలోని 8 వాగుల నీళ్లు కలుస్తాయి. మేడిగడ్డ దగ్గర అదనంగా 120 టీఎంసీల నీటి లభ్యత ఉంటుంది. మా సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు కట్టి మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తెచ్చారని రిటైర్డ్ ఇంజినీర్లు కమిషన్‌కు స్పష్టంగా చెప్పారు. కానీ కమిషన్ వారి రిపోర్ట్‌ను పట్టించుకోలేదు'అని హరీశ్‌రావు వివరించారు.

## డిక్లరేషన్ కాదు.. డెడికేషన్ కావాలి: కేటీఆర్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ చట్ట సవరణ బిల్లును ప్రతిపాదించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నిజంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనుకుంటే కావాల్సింది డిక్లరేషన్లు కాదని, డెడికేషన్ అని అన్నారు. శాసనసభలో ఆదివారం పంచాయతీరాజ్, పురపాలక చట్ట సవరణ బిల్లులపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, ప్రధానమంత్రి అరగంటపాటు మాట్లాడుకుంటే అనుకున్న తరహాలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయొచ్చు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు నిజంగా న్యాయం చేయొచ్చు. అసెంబ్లీలో ఎన్ని గంటలు చర్చించినా ఉపయోగం ఉండదు. నిజంగా బీసీలకు న్యాయం చేయాలంటే ఈ చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. ఈ విషయం ముఖ్యమంత్రికి, మంత్రులకు తెలుసు. తెలిసి కూడా చేయలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో దీనిపై ఐదు నాలుకలు, ఐదు స్వరాలు వినిపిస్తున్నాయి. రాజ్యాంగబద్ధంగా సాధిస్తామని ఒకసారి, ఆర్డినెన్స్ ద్వారా అని ఇంకోసారి, పార్టీ పరంగా అని మరోసారి, రాహుల్‌గాంధీ ప్రధాని అయిన తర్వాత అని ఓసారి, ఇప్పుడేమో బిల్లు తెచ్చి చేస్తామని అంటున్నారు. ఇదంతా బీసీలు గమనించటం లేదనుకుంటున్నారా?'అని ధ్వజమెత్తారు. రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ గత ప్రభుత్వంలో పెట్టారంటూ మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఉమ్మడి రాష్ట్రంలోనే ఆ చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. 'స్థానిక సంస్థల్లో బీసీలకు 37 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిన బిల్లే రాష్ట్రపతి వద్ద ఇంకా పెండింగులో ఉంది. దాన్ని వెనక్కి తెప్పించి ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో పంపిన ఆర్డినెన్స్‌పైనే సంతకం చేయని గవర్నర్, ఇప్పుడు బిల్లుపై సంతకం చేస్తారని ఎలా భావిస్తున్నారు? జిత్నీ ఆబాదీ ఉత్నా హఖ్, జిత్నీ భాగేదారీ ఉత్నీ హిస్సేదారీ'అని చెప్పే రాహుల్‌గాంధీ బీసీల రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడటం లేదు'అని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సర్వేలో బీసీల జనాభా 6 శాతం తగ్గిందని తేలినా దానిపై సమీక్షించలేదని కేటీఆర్ విమర్శించారు. బీసీ సబ్ ప్లాన్ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. 'రాజకీయాల్లో అవకాశాలు ఇవ్వడంతోనే సామాజిక న్యాయం జరగదు. ఆర్థికంగా కూడా ఎదగాల్సి ఉంటుంది. ఎలాంటి లొసుగులు లేకుండా చట్టాలను చేస్తే ఏ న్యాయ వ్యవస్థ కూడా అడ్డుపడదు. భావ సారూప్యత లేకపోయినా ధ్యేయ సారూప్యతతో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే విషయంలో మేము చిత్తశుద్ధి, నిజాయితీగా ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నాం. మా ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన వెంటనే ప్రస్తుత ముఖ్యమంత్రి సన్నిహితుడైన గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి హైకోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకున్నారు'అని కేటీఆర్ విమర్శించారు.

# కాళేశ్వరం నిర్ణయాలన్నీ కేసీఆర్‌వే!

నిర్ణయాలే ఉన్నాయి. మూడు బరాజ్‌ల నిర్మాణానికి ప్రణాళికలు, నిర్మాణం, నిర్వహణలో నాటి సీఎం సూక్ష్మంగా భాగస్వాములయ్యారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బరాజ్ లొకేషన్ మార్చాలనే నిర్ణయం ఆయనదే. రాజకీయ కార్యనిర్వాహకుడిగా వ్యవహరించాల్సిన నాటి సీఎం.. పాలనాఅధికారిగా వ్యవహరించి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కలిగించారు. చట్ట ప్రకారం ప్రభుత్వం ఆయనపై తగిన చర్యలు తీసుకునే స్వేచ్ఛ సర్కారుకు ఉంది'అని కమిషన్ సిఫారసు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై విచారణకు ఏర్పాటైన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఆదివారం శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ నివేదిక 665 పేజీలతో 3 సంపుటిలుగా ఉంది. నాటి ఆర్థిక మంత్రి (ఈటల) తన బాధ్యతలను ఆదమరిచి నాటి సీఎం కోరికలు తీర్చుకునేందుకు సహకరించారని తప్పుబట్టింది.

### నివేదికలోని ముఖ్యాంశాలు

మంత్రివర్గ ఆమోదం లేకుండానే : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల నిర్మాణానికి 2016, మార్చి 1న మూడు జీవోలు (నెం.231, 232, 233) జారీ చేశారు. ఆ తర్వాతి దశలోనూ మంత్రివర్గం నుంచి ర్యాటిఫికేషన్ పొందలేదు. నాటి సీఎం(కేసీఆర్), మాజీ నీటిపారుదల మంత్రి (హరీశ్) మాత్రమే ఆమో దించారు. ప్రభుత్వ బిజి నెస్ రూల్స్‌లోని నిబంధనలను ఉల్లంఘిస్తూ పరిపాలనపర అనుమతుల జారీ చేశారు. టర్న్ కీ విధానంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని వ్యాప్కోస్ చేసిన సిఫారసులను కాళేశ్వరం ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (కైఐపీసీఎల్) విస్మరించింది. ప్రాజెక్టు రూపకల్పన, మదింపు, ఆమోదించడం, నిధుల విడుదల, అమలు బాధ్యత, నిర్వహణ, పర్యవేక్షణ, మూల్యాంకనానికి కేఐపీసీఎల్‌ను ఏర్పాటు చేయగా, ఈ ప్రక్రియల్లో కేఐపీసీఎల్‌ను ప్రభుత్వం భాగస్వామ్యం చేయలేదు. కేవలం నిధుల సేకరణ, బ్యాంకులు, ఆర్థిక సంస్థ నుంచి రుణాల సమీకరణ, నిర్మాణ సంస్థలకు బిల్లుల చెల్లింపులకే కేఐపీసీఎల్‌ను సర్కారు పరిమితం చేసింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు అనేక మార్పులు చేసి కాళేశ్వరం ప్రాజెక్టుగా పేరు మార్చారని నీటిపారు దల శాఖ మాజీ ముఖ్యకార్యదర్శి ఎస్‌కే జోషి చెప్పారు. నాటి సీఎం అధ్యక్షతన నిపుణులతో నిర్వహించిన చాలా సమావేశాల్లో కట్టడాల రకం, వాటి సామర్థ్యం, లొకేషన్, ప్లాన్ అలైన్‌మెంట్‌కు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి గూగు ల్ మ్యాప్‌లను విస్తృతంగా వినియోగించారు. '2015, ఫిబ్రవరి 4న మహారాష్ట్ర, ఏపీతో జరిగిన భేటీలో తమ్మిడిహెట్టి బరాజ్ ఎత్తు తగ్గించే అవకాశాలను పరిశీలించాలని నిర్ణయించారు. 2016, ఆగస్టు 23న జరిగిన భేటీలో.. మేడిగడ్డ బరాజ్ ఎత్తు పెంపుపై వాస్తవ ముంపు మేరకు అంత్రరాష్ట్ర బోర్డు తుది నిర్ణయం తీసుకుంటుందని నిర్ణయించారు. 2016, మార్చి 1న మూడు బరాజ్‌ల నిర్మాణానికి జీవోలు జారీ అయ్యాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బరాజ్‌ల నిర్మాణానికి హైపవర్ కమిటీ సిఫార్సు చేయలేదు. తుమ్మిడిహెట్టి, మేడిగడ్డ వద్ద బరాజ్‌ల నిర్మాణంతో లాభనష్టాలను నిపుణుల కమిటీ అధ్యయనం చేసింది. మేడిగడ్డ వద్ద బరాజ్ నిర్మాణం సరికాదని, ఆర్థికంగా ప్రయోజనకరం కాదని సూచించింది. ప్రాణహిత నదిపై వేమనపల్లి వద్ద నిర్మాణం చేపట్టాలని ప్రత్యామ్నాయం చూపింది. ఈ నివేదికను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోగా, కోల్డ్ స్టోరేజీలో పెట్టింది. ఇది ఇప్పటివరకు బహిర్గతం చేయలేదు. 2016, మార్చి 7న జీవో నంబర్ 655 ప్రకారం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ కూడా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బరాజ్‌లకు ప్రతిపాదించలేదు. 2015, ఏప్రిల్ 13న మేడిగడ్డ నుంచి మిడ్ మానేర్ వరకు డీపీఆర్ రూపొందించే బాధ్యతను వాప్కోస్‌కు అప్పగిస్తూ రూ.5.94కోట్లతో పరిపాలన అనుమతులు జారీ చేశారు. ఈ నోట్ ఫైల్‌ను నాటి సీఎం, నీటి పారుదల మంత్రి ఆమోదించారు. అదే ఏడాది జూన్ 3న దీన్ని కేబినెట్ ఆమోదించింది. మంత్రివర్గ ఆమోదం లేకుండానే 2016 జనవరిలో అంచనాలను రూ.6.77 కోట్ల పెంచారు. ఎల్లంపల్లి-మేడిగడ్డ మధ్య రెండు బరాజ్‌ల నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం 2016 మార్చిలో రూ.12.96 కోట్లతో వ్యాప్కోస్‌కు పనులు అప్పగి స్తూ పరిపాలన అనుమతులిచ్చారు. వాప్కోస్ డీపీఆర్ సమర్పించిందా? లేదా? అన్నది ఇప్పటికీ స్పష్టత లేదు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు, 3 విద్యుత్ కేంద్రాలకు సంబంధించి డీపీఆర్‌లోని కొంత భాగాన్ని జనవరి, 2016లో.. మార్చి 27న తుది డీపీఆర్ సమర్పించింది. అనుమతులు జారీ చేసి తర్వాతి జూలై/ఆగస్టు నెలల్లో కాంట్రాక్టర్లతో ఒప్పందాలు చేసుకున్నారు. 2017 ఫిబ్రవరిలో డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి పంపించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు నీటిలభ్యతపై 2015 లో, కాళేశ్వరం ప్రాజెక్టుకు నీటిలభ్యత విషయంలో 2017లో సీడబ్ల్యూసీ రాసిన లేఖల్లో అంశాలు ఒకే లా ఉన్నాయి. 2015లో సీడబ్ల్యూసీ రాసిన లేఖ ఆధారంగా తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణం సాధ్యం కాదని భావనకు వస్తే.. 2017లో రాసిన లేఖ ఆధారంగా మేడిగడ్డ బరాజ్ నిర్మాణం సైతం సాధ్యం కాదు. 2018, మే 1 నాటికి సీడబ్ల్యూసీ కాళేశ్వరం ప్రాజెక్టు ఆర్థిక వ్యయాన్ని ఆమోదించకుండా అధ్యయనం జరుపుతోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం 2018, మార్చిలో ప్రాజెక్టు అంచనాలను రూ.30,623.72 కోట్ల నుంచి రూ.80,190.46 కోట్లకు పెంచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందే సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్‌తో అధ్యయనం జరిపించాల్సి ఉండగా, పనులు తు దిదశలో ఉన్నప్పుడు జరపాల్సిన అవసరం లేదని ఈ విభాగ డైరెక్టర్ 2018, మే 21న లేఖ రాశారు. సీడబ్ల్యూసీ నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే, ప్రాజెక్టు డీపీఆర్ పరిశీలనకు దర ఖాస్తు చేసుకోకుండానే 2016, మార్చి 1న పరిపాలన అనుమతులు మంజూరు చేయడమే కాకుండా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. సవరించిన పరిపాలన అనుమతులపై సీఎం, మంత్రి ముందు నోట్‌ఫైల్ ఉంచడానికి ముందే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ 2018, మే 19న ఆమోదం తెలిపారు. అత్యవసర దృష్ట్యా ఆదేశాలు జారీ చేయవచ్చన్నారు. అదే నెల 27న కేబినెట్ ఆమోదం తెలిపింది. స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ ముందస్తు ఆమోదం లేకుండా అంచనాలు పెంచి అక్రమాలకు పాల్పడ్డారు. నిర్దేశిత గడువుతో పోల్చితే మేడగడ్డ నిర్మాణానికి 6 రెట్లు, అన్నారానికి 5 రెట్లు, సుందిళ్లకు 8 రెట్లు సమయం ఇచ్చారు. సైట్ అప్పగింత, డిజైన్ల కారణంగానే ఆలస్యం జరిగిందని కాంట్రాక్ట్ సంస్థల వాదనకు అధికారులు అంగీకారం తెలిపారు. ఒప్పందంలోని క్లాజ్ 26, 31లను అధికారులు ఉల్లంఘించారు. ఆలస్యమైనా ఎలాంటి జరిమానా విధించలేదు. 2017, మార్చి వరకు నిర్మాణ స్థలాన్ని అప్పగించలేదు.

## కాళేశ్వరంపై సీబీఐ: సీఎం రేవంత్

మేడిగడ్డ కుప్పకూలింది. దుర్మార్గంగా ఆలోచించి దోపిడీ దొంగగా మారి తెలంగాణ సొత్తు లక్షల కోట్ల రూపాయలు కేసీఆర్ దోచుకున్నాడు. కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి వందల ఎకరాలు, ఫామ్‌హౌస్‌లు, మీడియా సంస్థలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలి? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 85,449 కోట్లు అప్పు తీసుకున్నారు. ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు ఊరుపేరు మార్చి రూ. 1.50 లక్షల కోట్ల భారాన్ని తెలంగాణపై మోపారు. తెచ్చిన రుణంలో ఇప్పటివరకు అసలు, వడ్డీ కలుపుకుని రూ. 49,835 కోట్లు బ్యాంకులకు అప్పు చెల్లించాం. అసంపూర్తిగా మిగిలి ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ. 47 వేల కోట్లు అవసరం ఉంది. లోపభూయిష్ట నిర్ణయాలతో ఆర్థికభారం మోపిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం పూర్తిచేయాల్సిన ప్రాణహిత ప్రాజెక్టు ఉసురు తీసి ఉరి వేసింది కేసీఆర్ కాదా? కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా తెచ్చిన అప్పులను రీ%-%స్ట్రక్చర్ చేసి వడ్డీ భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. నేను ఢిల్లీకి సర్కస్ చూడటానికి వెళ్లడం లేదు. ఇప్పటివరకు ప్రధాని మోదీని కలిసి రూ. 26,400 కోట్ల రుణం రీ%-%స్ట్రక్చర్ చేసి ఏటా రూ. 4 వేల కోట్లు ఆదా చేస్తున్నాం. రుణాలు రీ%-%స్ట్రక్చర్ అయితే ప్రతి నెలా రూ. వేయి కోట్లు ఆదా అవుతాయి. నాకు ప్రధాని మోదీ బడే భాయ్. జెండా, ఎజెండా వేరైనా అనుమతులు, నిధులు తెచ్చుకునే బాధ్యతపై నాపై ఉంది. మోదీని కలిసేందుకు నాకు భేషజాలు లేవు' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## లక్ష కోట్లు ఖర్చు చేసి..
## లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

ఖర్చు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. రూ.21 వేల కోట్లతో కట్టినవన్నీ 20 నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. ప్రాణహిత-చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వాలని గతంలో మూడు లేఖలు రాశారు. అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి రాష్ట్రానికి లేఖ రాశారు. ప్రాణహిత-చేవెళ్లకు తొలుత రూ.11,600 కోట్లు కావాలని కమిటీ చెప్పింది" అని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల డిజైన్లను అప్పటి సిఎం కెసిఆర్ మార్చారని కమిటీ చెప్పిందని ఉత్తమ్ పేర్కొన్నారు. "మేడిగడ్డలో బ్యారేజ్ నిర్మించవద్దని నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పింది. మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు. వ్యాప్కోస్ డిపిఆర్ ఇవ్వకముందే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జివొ ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణ ఖర్చులను భారీగా పెంచేశారు. బ్యారేజ్‌లకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో పూర్తవ్వాల్సి ఉంది. దాన్ని రూ.లక్షా 47 వేల కోట్లకు పెంచారు" అని ఉత్తమ్ వివరించారు. 2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసినవి 162 టిఎంసిలు మాత్రమే అని ఉత్తమ్ తెలిపారు. "కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టిఎంసిలు మాత్రమే లిఫ్ట్ చేశారు. 34 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు నీరు ఇస్తామని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు. స్వాతంత్ర్యం వచ్చాక ఇలాంటి విపత్తు ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగినప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఎన్‌డిఎస్ఎఫ్‌పై బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బిల్లు తెచ్చినప్పుడు బిఆర్ఎస్ మద్దతిచ్చింది. డ్యామ్‌కు, బ్యారేజ్‌కు తేడా లేకుండా పనులు చేశారని ఎన్‌డిఎస్ఎ నివేదికలో ఉంది. మేడిగడ్డలో పూర్తి నీరు నిల్వ చేసి కూలిపోయేందుకు కారణమయ్యారు" అని ఉత్తమ్ అన్నారు.

# బంధం బలోపేతమే లక్ష్యం

తియాంజిన్: గల్వాన్ ఘటన తర్వాత ఉద్రిక్తతకు నిలయంగా మారిన సరిహద్దు సమస్యను పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ముందుకొచ్చాయి. షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సన్నాహక భేటీలో భాగంగా భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తియాంజిన్ తీరనగరంలో దాదాపు 60 నిమిషాలపాటు జరిగిన ఈ భేటీ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. భారత్, చైనా ద్వైపాక్షిక ఒప్పందాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఇరువురం కంకణబద్ధమయ్యాం. సమష్టిగా వాణిజ్యం, పెట్టుబడులను మరింతగా విస్తరించి అంతర్జాతీయ వాణిజ్య సుస్థిరతలో మన రెండు ఆర్థికవ్యవస్థలు ఎంతటి కీలకమో చాటి చెబుదాం. సరిహద్దు వెంట ఉద్రిక్తత పొడచూపినా సరే ప్రస్తుతం శాంతి, సుస్థిరత కొనసాగడం సంతోషదాయకం. సరిహద్దు వివాదాల పరిష్కారంలో మన ఇరుదేశాల ప్రతినిధి బృందాలు ఉమ్మడి నిర్ణయంతో ముందుకు వెళ్తున్నాయి. భారత్, చైనా మధ్య నేరుగా విమానసర్వీసులను సైతం పునరుద్ధరించాం. మన ద్వైపాక్షిక సహకారం అనేది ఇరుదేశాల్లోని 280 కోట్ల మంది ప్రజల సంక్షేమంతో ముడిపడి ఉంది. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో మన బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్దాం. షాంఘై సహకార సంస్థకు అధ్యక్ష బాధ్యతలు అద్భుతంగా పోషిస్తున్న మీకు నా అభినందనలు. కజాన్ నగరంలో మన చివరి భేటీ ఇరుదేశాల ద్వైపాక్షిక బంధంలో పురోగతికి బాటలువేసింది"అని జిన్‌పింగ్‌తో మోదీ అన్నారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50% టారిఫ్‌ల భారం మోపిన వేళ ఎస్‌సీఓ వేదికగా భారత్, చైనా మైత్రీబంధం బలపడటం వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలకు దర్ప ణం పట్టింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మోదీ చైనాలో పర్యటించడం విశేషం. భేటీ తర్వాత మోదీ చైనా కమ్యూనిస్ట్‌పార్టీ పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యుడు కాయ్‌క్వీని కలిశారు. జిన్‌పింగ్‌తో ఉమ్మడి నిర్ణయం పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చేలా సాయపడాలిన కాయ్‌క్వీని మోదీ కోరారు.

### ఎన్నెన్నో అంశాల్లో ఏకతాటి మీదకు

ద్వైపాక్షిక వాణిజ్యం మొదలు పెట్టుబడులు, వాణిజ్య లోటు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలు, ఉగ్రవాదం వంటి కీలక అంశాలపై మోదీ, జిన్‌పింగ్ చర్చలు జరిపారు. భేటీ వివరాలను తర్వాత భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలోపేర్కొంది. "భారత్, చైనాలు రెండూ అభివృద్ధి భాగస్వాములేనని మోదీ, జిన్‌పింగ్ పునరుద్ఘాటించారు. విబేధాలు వివాదాలుగా మారొద్దని ఇరునేతలు అభిలషించారు. నేరుగా విమాన సర్వీసులు మొదలు వీసా జారీ వంటి ఇతరత్రా సదుపాయాల ద్వారా ఇరుదేశాల ప్రజల మధ్య సంబందబాంధ్యవాల పెంపును ఇరునేతలు ఆశిస్తున్నారు. వాణిజ్య బంధం పెంపు, వాణిజ్యలోటు తగ్గింపునకు రాజకీయ వ్యూహాత్మక మార్గంలో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని ఇరునేతలు గుర్తించారు. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి అనేది ఇరు దేశాలకు ఉంది. ఇందులో మూడో దేశం జోక్యాన్ని అస్సలు అనుమతించకూడదని ఇరునేతలు నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా భారత్‌లో వచ్చే ఏడాది జరగబోయే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు విచ్చేయాలని జిన్‌పింగ్‌ను మోదీ సాదరంగా ఆహ్వానించారు. ఆహ్వానించినందుకు మోదీకి జిన్‌పింగ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భారత బ్రిక్స్ సారథ్యానికి జిన్‌పింగ్ మద్దతు ప్రకటించారు"అని భారత విదేశాంగ శాఖ తెలిపింది. తియాంజిన్‌లో మోదీ, జిన్‌పింగ్ కరచాలనం ట్రంప్‌కు కంటగింపుగా మారింది. ఇరుగుపొరుగు వైరిదేశాలు టారిఫ్‌ల మోత కారణంగా మళ్లీ సత్సంబంధాల దిశ గా అడుగులేస్తూ.. సుంకాల సుత్తితో మోదినంత మా త్రాన అంతా అయిపోలేదని పరోక్ష హెచ్చరికలు చేశా యి. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడారు. "చైనా కు భారత్ చక్కని మిత్రదేశంగా మారుతోంది. ఇరుదేశాల బంధాన్ని వ్యూహాత్మకంగా దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యంగా కొనసాగించాలి. చైనా, భారత్ బంధాన్ని కేవలం సరిహద్దు అంశం నిర్ణయించకూడదు. సరిహద్దు కోణంలో బంధాన్ని చూడకూడదు. ఆసియాలోని రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థలు పరస్పర వాగ్దానాలతో ముందుకు సాగాలి. అక్కడ విరోధానికి తావివ్వకూడదు. ప్రపంచం ఇప్పుడు శతాబ్దానికొకసారి సంభవించే కీలక మలుపులో ఉంది. అంతర్జాతీయ పరిణామాలు వేగం పుంజుకున్నాయి. తూర్పున ఉన్న చైనా, భారత్ ప్రాచీన నాగరికతతో భాసిల్లింది. మనవి ప్రపంచంలోనే అత్యధిక జనాభా దేశాలు.




ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విగ్నేశ్వరున్ని బీబీనగర్ చెరువులో నిమజ్జనం చేస్తున్న ఉప్పల్ ప్రెస్ సభ్యుల దృశ్యం.

- ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి)





ఉప్పల్ అర్జున్ హైట్స్ అపార్ట్మెంట్ లో ప్రతిష్ఠించిన విగ్నేశ్వరున్ని అపార్ట్మెంట్ వాసులు నిమజ్జనానికి నల్ల చెరువు కట్ట వద్దకు తీసుకెళుతున్న దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు



కూకట్‌పల్లి, ఆగష్టు 30(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల సందర్భంగా ముష్కిపేట్ జనతానగర్ చిత్తారమ్మ నగర్ కమిటీ జిల్ల బాబు రావు,అంకె పల్లి మల్లేష్ యాదవ్, , కల్వగురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర పలువురు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎ మల్లేష్ యాదవ్, జి అర్జున్,కే అశోక్ కుమార్, అనీల్,ఎజాజ్, శ్రీకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గం గన్ ఫౌండ్రి డివిజన్‌లో ఆర్ వి మహేందర్ కుమార్ ప్రత్యేక పూజలు



హైదరాబాద్: ఆగష్టు 30(వాయిస్ టుడే) హైదరాబాద్ గోషామహల్ నియోజకవర్గం గన్ ఫౌండ్రి డివిజన్ లో నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం లో గోషామహల్ బిఆర్ఎస్ ఇంచార్జి ఆర్ వి మహేందర్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ యాదవ్, అమర్, కిషోర్, జగదీశ్ గుప్తా, ఎన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులలో భాగంగా ప్రత్యేక పూజలు

**ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, కొండ విజయ్ కుమార్**





కూకట్ పల్లి, ఆగష్టు 30(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ జనతా నగర్ పరిధిలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 సంవత్సరాలు గణపతి నవరాత్రులు ఏర్పాటు చేసిన సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుని మండపంలో ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, లింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్, మూసాపేట్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తూము రజినీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు గజ్జెల శేఖర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పి. అభిమన్యు, కే రామకృష్ణ, టీ నర్సింహా చారి,పి కుమార్, వందన్, పి బబ్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యం ఎన్ రెడ్డి కలని ఫేజ్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కుత్బుల్లాపూర్ ఆగస్టు 31(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ ఎంఎన్ రెడ్డి నగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాదుడిని దర్శించుకున్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భారత్ సింహా రెడ్డి. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుంచి మా కాలనీలో గణపతి నవరాత్రులు జరుపుకుంటున్నాం. నవరాత్రులలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. 18 రకాల వంటకాలతో 4000 మంది అన్నవితరణ చేసుకోవడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి కాలనీ వాసులకు మా అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంపత్ గౌడ్ సూదుల, జనరల్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పరమేశ్వర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి బిక్షపతి విజయ్ బాపిరెడ్డి సత్య రామ్, కవిత, శిరీష, స్వప్న, అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమర్జనం





## ముఖ్య అతిథిగా విచ్చేసి లంబోదరుడిని సందర్శించిన పోచారం ఎస్సై బి.నాగేశ్వర రావు

వాయిస్ టుడే న్యూస్, ఆగష్టు 31 ఘట్కేసర్ : వినాయక చవితిని పురస్కరించుకొని ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డాక్టర్ ప్రకాష్ రావు నగర్ 10 వార్డ్ కాలనీ, గణనాథుని ఐదవ రోజు పూజ, మరియు నిమర్జనం కార్యక్రమంలొ ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పోచారం ఎస్సై బి.నాగేశ్వర రావు పాల్గొని గణపతిని దర్శించుకొన్నారు. అనంతరం కాలనీ అధ్యక్షులు,సూర్యకాంత్ రెడ్డి, సెక్రెటరీ రఘు సొల్లేటి, కమిటీ సభ్యులు అందరూ కలిసి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఎస్సై నాగేశ్వరరావు మాట్లాడుతూ, కాలనీవాసులు పెద్దలు, పిల్లలు అందరూ కలిసికట్టుగా మెదిలి వినాయకుని నిమర్జనం చేసుకోవాలని తరతమ్యం భేదం లేకుండా కాలనీ డెవలప్మెంట్ గురించి నేరాల నియంత్రణలను ఎల్లవేళలా పరిరక్షించుకోవాలని పోలీసు వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి, సెక్రెటరీ సొల్లేటి రఘు, ఉపాధ్యక్షులు సురేందర్ రావు, జాయింట్ సెక్రెటరీ తిరుమలయ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ అభిషేక్, ఆనంద్ బాబు, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, అడ్వైజర్ చలపతి, ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ రాజు రెడ్డి, మరియు గడ్డం రాజు, జగన్, శోభన్ బాబు, పరుశురాం, మరియు యూత్ సంబాజి మహారాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చిత్తలూరి కార్తీక్, పల్లె చిన్ని యాదగిరి, పవన్, సాయి, దిలీప్, గణేష్, అవినాష్, నాగరాజు, ప్రశాంత్, రోహిత్, కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదలు స్వీకరించి స్వామి వారి నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ల ఆమోదం.. బీసీల విజయం

**జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం**



హైదరాబాద్, ఆగస్టు 31: తెలంగాణలో చారిత్రాత్మకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు అసెంబ్లీ ఆదివారం ఆమోదం బీసీల సమిష్టి విజయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అన్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... "స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వడమే లక్ష్యంగా, పంచాయతీరాజ్ చట్టం-2018, పురపాలక చట్టం-2019లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ సవరణ బిల్లులు ప్రవేశపెట్టడం, వాటిని అసెంబ్లీ ఆమోదించడం సంతోషకరమైన పరిణామం" అని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చల అనంతరం అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిల్లులకు మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, త్వరలోనే 42 శాతం రిజర్వేషన్లు కార్యరూపం దాల్చనున్నాయని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం కావడం తెలంగాణ రాజకీయ, సామాజిక చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని, ఇది బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి పునాది వేస్తుందని అని అన్నారు.



## నాచారం డివిజన్‌లో గణేష్ మండపాలను సందర్శించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

నాచారం ఆగస్టు31(వాయిస్ టుడే):నాచారం డివిజన్ లోని వివిధ కాలనీ లలిలో గణేష్ మండపాలు సందర్శించి. ప్రత్యేక పూజ చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, వారితో కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,డివిజన్ అధ్యకుడు కొమ్మగల్ల నవీన్, సినియర్ నాయకులు రాజిరెడ్డి, గందమల్ల గోపి,మోర నర్సింహారెడ్డి, రమేష్, సురేందర్ స్వామి, శేఖర్ గుప్తా,వేణుగోపాల్,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాని, కళావతి, అసోసియేషన్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు,మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక మారుతి నగర్ లో అనారోగ్యంతో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన స్మిత



నాచారం ఆగస్టు31(వాయిస్ టుడే):తార్నాక డివిజన్ మారుతి నగర్ లో అనసూయ భర్త చనిపోవడం తో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు స్మిత అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్బందులు పడుతున్న గుడిసె వాసుల వారి సమస్యలను తెలుసుకొని వారికి నేనున్నానని ధైర్యం చెప్పిన స్మిత..

## ఏకదంత ఫ్రెండ్స్ అసోసియేషన్ శేషాపహాడ్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం



నాచారం ఆగస్టు31(వాయిస్ టుడే):ఏకదంత ఫ్రెండ్స్ అసోసియేషన్ శేషాపహాడ్ కమిటీ ఆధ్వర్యంలో పూజలు అందుకుంటున్న గణనాథుడు.. కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయకునికి ఇష్టమైన వివిధ రకాల నైవేద్యాలు ఘనపయ్యకు సమర్పించారు. ఆదివారం లాలాపేట్ లోని ఏకదంత ఫ్రెండ్స్ అసోసియేషన్ శేషాపహాడ్ కమిటీ సభ్యులు కలిసి మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ షాషాపహాడ్ లింగని ప్రసన్న లక్ష్మి,లింగని శ్రీనివాస్ సునీల్, శ్రీనివాస్ గౌడ్ కుమార్ వంశరాజ్ శేఖర్, చంద్రశేఖర్, లాలాగూడ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లు అన్నదానం పాల్గొని మహా అన్నదాన ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కుమార్ వంశ రాజ్ శేఖర్ ఎ చంద్రశేఖర్ మల్లేష్ వంశీ పవన్ రుత్విక్ నవీన్ శ్రీనివాస్ నవీన్ చందు పవన్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ... ప్రాణదాతలు కండి

**జనసేన నాయకులు ప్రేమ్ కుమార్**

కూకట్‌పల్లి, ఆగష్టు 30(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలొ భాగంగా కూకట్‌పల్లి కేపీహెచ్బి రోడ్ నెంబర్-1 కమ్యూనిటీ హాల్ లో మెగా పవర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రక్తదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మెన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు (కె కె)ళమరియు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ హాజరైయ్యారు, ఈ సందర్భంగా యువతకు రక్తదానంపై అవగాహన పెంచుతూ, రక్త దానం వల్ల అనేక మంది ప్రాణాలు రక్షించబడతాయని గుర్తు చేశారు. అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ "పవన్ కళ్యాణ్ పుట్టినరోజును కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో జరపడం చాలా గర్వకారణమని, రక్తదానం చేయడం అనేది మానవతా సేవలో ఒక గొప్ప భాగమని జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజలతో, ప్రజల కోసం ఉండే పార్టీ" అని చెప్పారు. ఈ కార్యక్రమములో జనసేన పార్టీ నాయకులు, స్థానిక మహిళలు , కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 1 సెప్టెంబరు 2025



## యం ఎన్ రెడ్డి కలని ఫేజ్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 31(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ ఎంఎన్ రెడ్డి నగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాదుడిని దర్శించుకున్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భారత్ సింహా రెడ్డి. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుంచి మా కాలనీలో గణపతి నవరాత్రులు జరుపుకుంటున్నాం. నవరాత్రులలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. 18 రకాల వంటకాలతో 4000 మంది అన్నవితరణ చేసుకోవడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి కాలనీ వాసులకు మా అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంపత్ గౌడ్ సూదుల, జనరల్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పరమేశ్వర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి బిక్షపతి విజయ్ బాపిరెడ్డి సత్య రామ్, కవిత, శిరీష, స్వప్న, అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరోసారి మోసం చేయాలని చూస్తే.. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం......

### బీసీ పొలిటికల్ ప్రంట్.....



సికింద్రాబాద్, ఆగస్టు 31 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా, మరోసారి మోసం చేయాలని చూస్తే రాష్ట్రాన్ని అగ్ని గుండంగా మారుస్తామని బీసీ పొలిటికల్ ఫ్రంట్ హెచ్చరించింది. ఈ మేరకు ఆదివారం చిక్కడపల్లి లోని బీసీ పొలిటికల్ ప్రంట్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీసీ పొలిటికల్ ప్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయ కుమార్ గౌడ్, ఎస్.దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్లు లు మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్ పై అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని దీనికి పార్లమెంట్లో చట్టబద్దత కల్పించి 9వ షెడ్యూల్డో చేర్చాలని డిమాండ్ చేశారు. కులగణన ప్రకారం బీసీలకు 56శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కమిషన్ల పేరుతో కాలయాపన చేయాలని చూస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇవ్వలేని మీరు చట్ట సభల్లో ఎలా అవకాశం కల్పిస్తారని ప్రశ్నించారు. జివో లతో రిజర్వేషన్లు అమలు కావని వెంటనే 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మరోసారి రాజకీయ పార్టీలు మోసం చేస్తే సహించబోమని వారు హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలను మోసం చేయాలని చూస్తున్నాయని బీసీలంటే జెండాలు మోసే వారుగా, ఓట్లు వేసే యంత్రాలుగా నే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా తిరగబడితే ఏ పార్టీలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. చిత్త శుద్ధి లేకుండా పార్టీలు వ్యవహరిస్తున్నాయని బీసీలంతా చైతన్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ ప్రంట్ నాయకులు బైరు శేఖర్, దామోదర్ గౌడ్, ముత్యం ముఖేష్ గౌడ్, గుజ్జ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట బీసీ కాలనీ మాధవి స్వగృహంలో మహా గణపతి



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట లో ఘనంగా గణపతి ఉత్సవాలు. విఘ్నేశ్వరుడు ప్రత్యేక పూజలు అందుకున్నారు.గణేశ్ మహారాజ్ యాదగిరిగుట్ట బీసీ కాలనీ మాధవి స్వగృహంలో వినాయక మహారాజ్ మండపం ప్రత్యేక అలంకరణతో డెకరేట్ చేశారు. ఉత్సవాలు భాగంగా మాధవి కుటుంబ సమేతంగా ఐదు రోజులు పువ్వులు పండ్లు విఘ్నేశ్వరునికి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు



కుత్బుల్లాపూర్ ఆగస్టు 31(వాయిస్ టుడే) (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) – నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి అనురాగ్ కాలనీ మరియు సత్యం హైట్ వారు ఏర్పాటు చేసిన వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి “ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సాయి, విక్రమ్, రాజు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో5వరోజు నవరాత్రి ఉత్సవాలు



నాచారం ఆగస్టు31(వాయిస్ టుడే): ఓం శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్య నగర్ లో గణేష్ టెంపుల్ వద్ద ఐదవ రోజు గణనాధునికి ఘనంగా పూజ నిర్వహించారు. ఈ పూజలో ముఖ్య అతిథిగా హాజరైన చిలకలగూడ ఏసిపి శశాంక్ రెడ్డి, లాలాగూడ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్సై లింగ రాజు కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిథులకు అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ సభ్యులు దానంద్, హరికృష్ణ , నరహరి , చంద్రమౌళి, హేమంత్ ,అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే




సికింద్రాబాద్, ఆగస్టు 31 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. 2025 బ్యాచ్ కు చెందిన 510 మంది విద్యార్థు లకు డిగ్రీలు, 25 స్వర్ణ పతకాలు, 15 నగదు బహుమతులు, 25 ర్యాంక్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సర్ ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, సమగ్రతను కాపాడాలని సూచించారు. సమాజ అవసరాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కఠిన శ్రమ, తెలివైన పనితీరు, నెట్వర్కింగ్ తో లక్ష్యాలను సాదించవచ్చని, జీవన కళను అలవర్చుకోవాలని సలహా ఇచ్చారు. కృష్ణ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గోపాల్ టి.కె.కృష్ణన్ ను నియమించామని, కొత్తగా ప్రారంభించిన బీమా హాస్టల్ త్వరలో విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని, గంగా హాస్టల్ ను కొత్త విద్యార్థులతో భర్తీ చేయనున్నామన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ ఎనిమిది విభాగాల టాపర్లకు ఒక్కొక్కరికి రూ.15వేల నగదు బహుమతి ప్రకటించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్ కాలేజీ అభివృద్ధి వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ప్రొఫెసర్ ఎల్.శివ రామ కృష్ణ , డీన్ ప్రొఫెసర్ ఎ.కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.మంగు, డాక్టర్ పి.లోకేందర్ రెడ్డి. డాక్టర్ జి.శ్రావణ్య పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి అయిలమల్లు....




సికింద్రాబాద్, ఆగస్టు 31 (వాయిస్ టుడే ప్రతినిధి): వడ్డెరలను బీసీ జాబితా నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టో లో ఓడ్డెరల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి అయిలమల్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బాగ్లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు పిట్ల మల్లేశం అధ్యక్షతన తెలంగాణ వడ్డెర సంఘం 8వ వార్షికోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శివరాత్రి అయిల మల్లు మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు గడిచినా వడ్డెర ప్రజల బ్రతుకు లలో ఎలాంటి మార్పు లేదన్నారు. రాజకీయ నాయకులు వడ్డెరలను వెనుకబాటుకు గురిచేసి ఓట్ల కోసం పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు వివిధ సభలలో పలుమార్లు వడ్డెరలను బీసీ జాబితా నుంచి తొలగించి ఎస్టీ జాబితాలో చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పనులలో వడ్డెర కాంట్రాక్టర్లకు 25% పనులు కేటాయించాలన్నారు. బండ క్వారిలపై 20 శాతం హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర కార్మికులు ప్రమాదవశాస్తూ మరణిస్తే 20 లక్షలు, గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు. ఉప్పల్ భగాయత్ లో వడ్డరులకు కేటాయించిన భూమిలో ఆత్మగౌరవ భవనం ఏర్పాటు చేయాలని, నామినేటెడ్ పదవులలో వడ్డెర లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలన్నారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉధృతమైన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి మల్లేష్, తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాసు నరసింహ, వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల భూపాల్ (ఆర్కే), కొంచెం దేవరాజు వారికిపల వెంకటేష్, శివరాత్రి రామయ్య, మహిళా అధ్యక్షురాలు శివరాత్రి ఉమా, శివరాత్రి రాజమ్మ, పుల్లపు పద్మ, శారద తదితరులు పాల్గొన్నారు.




## వడ్డెర ల సమస్యలు పరిష్కరించాలి

### గండికోట సంపత్....

సికింద్రాబాద్, ఆగస్టు ఆగస్టు 31 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో వడ్డెర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గండికోట సంపత్ డిమాండ్ చేశారు.అత్యంత వెనుకబడిన వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సం ఆదివారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అధ్యక్షులు శివరాత్రి అయిలుమల్లు వివిధ జిల్లాల కమిటీలను నియమించారు. దీనిలో భాగంగా హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా గండికోట సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పల్లపు మల్లికార్జున్, కాజీపేట అర్బన్ అధ్యక్షులుగా కంది శ్రీనివాస్, మండల ప్రెసిడెంట్ యూత్ గా పల్లపు నవీన్, రాంపూర్ గ్రామ అధ్యక్షుడిగా పల్లపు సమ్మయ్య లను నియమించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.

## క్లాసిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట గణేష్ ఉత్సవాలు 5వరోజు ఘనంగా నిర్వహించారు.మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిరోజు పువ్వులు పండ్లు నైవేద్యాలు సమర్పిస్తున్నారు. విఘ్నేశ్వరుని మండపంలో కాలనీ మహిళలు భక్తిశ్రద్ధలతో భజనలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఆదివారం రాత్రి మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని అన్నదత కొండూరి శేఖర్ లావణ్య ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలోక్లాసిక్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రేవంతన్నా మా ఉద్యోగాలను మాకు ఇప్పించండి

### ప్రభుత్వానికి ఆర్టీసీ లో తొలగించబడిన ఉద్యోగుల విజ్ఞప్తి

### నూతన కమిటీ టిజి ఎస్ అర్టీసీ విక్టిమ్స్ వెల్ఫేర్ అషోసియేషన్ ఎన్నిక...




సికింద్రాబాద్, ఆగస్టు 31 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ అర్టీసీ లో చిన్న చిన్న చిన్న తప్పులకే కొంతమంది ఉద్యోగులని తొలగించారని, ఉద్యోగాలు కోల్పోయి తమ జీవితాలు రోడ్డుపాలయ్యాయని, ప్రభుత్వం, ముఖ్యమంత్రి చొరవ తీసుకొని తమ ఉద్యోగాలు తమకు ఇప్పించాలని రేవంతన్న మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి అంటూ ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం అర్టీసీ ఉద్యోగులు సుందరయ్య విజ్ఞాన కేద్రంలో దుగ్గ రాజేందర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులు ఏకగ్రీవంగా కమిటీ ను ఏర్పాటు చేసుకొని, కమిటీ కి టీ జి ఎస్ అర్టీసీ విక్టిమ్స్ వెల్ఫేర్ అషోసియేషన్ గా నామకారణం చేశారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథులుగా లేబర్ కోర్ట్ సీనియర్ న్యాయవాదులు మోహన్ రావు, సత్యనారాయణ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మెన్ గోధుమల కుమార స్వామి లు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆర్టీసీ కార్మికుల కృషి ఎంతో ఉందని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ఉద్యమం చేసిన అర్టీసీ కార్మికులే తీవ్ర నష్ట పోయారని కార్మికులు ఆవేదన వెళ్ళబుచ్చారు. ఉద్యమానికి ముందు అప్పటి ఉద్యమ నాయకుడైన మాజీ ముఖ్య మంత్రి కె సి ఆర్ ఉద్యమ సమయంలో అర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేస్తానని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీత బత్యాలు సవరిస్తానని హామీ ఇచ్చి, హామీని నెరవేర్చకపోగా ఆర్టీసీ ఉద్యోగులను చిన్న చిన్న పొరపాట్లకు విధుల నుంచి తొలగించి, వారి జీవితాలను రోడ్డు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలను తీసివేయడం తొ కుటుంబాలను పోషించుకోలేక, పిల్లల చదువులు ఆగిపోవడమే కాకుండా, కుటుంబాల జీవితాలు అప్పుల ఉబిలో ఇరుక్కుపోయి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయని ఆవేదన వెళ్లబుచ్చారు. నియంత పాలనను భరించలేక నే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి తమకు అండగా ఉండి తమ ఉద్యోగాలు తిరిగి ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్మికుల గుండెలో పెట్టుకుని కాపాడుకుంటామని తెలియజేశారు.

**టిజి ఎస్ అర్టీసీ విక్టిమ్స్ వెల్ఫేర్ అషోసియేషన్ కమిటీ**

రాష్ట్ర అధ్యక్షులు గా సుంకరి బాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి గా దుగ్గ రాజేందర్, ఉపాధ్యక్షులు గా వై పి రావు, ఉప కార్యదర్శి గా కుమ్మరి గంగాధర్, పాండు యాదవ్ ల తో పాటుగా మరో 15 మంది నీ రాష్ట్ర కమిటీ గా ఎన్నుకున్నారు.

# సెప్టెంబర్ 3న కరీంనగర్‌కు విచ్చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పర్యటనను సక్సెస్ చేయాలి

## స్థానిక సంస్థల ఎన్నికల కు సిద్ధం కండి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్, ఆగస్టు 31(వాయిస్ టుడే): బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హోదాలో మొదటిసారిగా సెప్టెంబర్ 3వ తేదీన కరీంనగర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రామచందర్ రావుకు ఘన స్వాగతం పలకాలని, అనంతరం పట్టణంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్స్ లో జరిగే పోలింగ్ బూత్ అధ్యక్షులసమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా తలపెట్టిన ప్రోగ్రాంలన్నీ సక్సెస్ చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. ఆయా ప్రోగ్రాంల నిర్వహణ కోసం నియమింపబడ్డ ఇన్చార్జులు తమ తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. బిజెపి పోలింగ్ బూత్ శ్రేణులు బూత్ సమ్మేళన సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ముఖ్యంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండి ,బిజెపి శక్తి చాటి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీలు,420 హామీల ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ నేతలతో కలిసి ఆదివారం రోజున ప్రసారమైన ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్ కీ బాత్ లో ఆపరేషన్ పోలో విషయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారని తెలిపారు. నిజాం అరాచక పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అతి తక్కువ కాలంలోనే ఆపరేషన్ పోలోను నిర్వహించి, భారతదేశంలో విలీనం చేశారని,1947లో దేశానికి స్వాతంత్రం వచ్చినా హైదరాబాద్ మాత్రం ఇంకా నిజాం చెరలోనే ఉండిపోయిన సందర్భాన్ని ప్రధాని గుర్తు చేశారన్నారు. అమాయక ప్రజలపై రజాకార్లు అత్యాచారాలు హత్యలకు తెగబడ్డారని,వీటిని చూసి సహించలేకపోయిన అప్పటి ఉప ప్రధాని సర్దార్ పటేల్,ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ పై ప్రత్యేక సైనిక చర్యను చేపట్టి భాగ్యనగరాన్ని భారతదేశంలో కలిపేశారనే విషయాన్ని ప్రధాని మోదీ మన్ కీ బాత్ లో వివరించారని తెలిపారు. అందుకేసెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి , ఆపరేషన్ పోలోలో భాగమైన వీరులను స్మరించుకోవాలని ప్రధాని మోడీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, కోమల ఆంజనేయులు, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి,గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎండి ముజీబ్, దురిశెట్టి సంపత్ ,దూబాల శ్రీనివాస్, దండు కొమురయ్య, పుప్పాల రఘు, గుజ్జ శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్, మండల,జోన్ అధ్యక్షులు,ప్రోగ్రాం ఇన్చార్జులు , మోర్చా బాధ్యులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరీంనగర్ భగత్‌నగర్‌లో త్రాగునీటి కోసం ప్రజల ఆవేదన

కరీంనగర్ ఆగష్టు 3(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణం 33వ డివిజన్ భగత్‌నగర్‌లో త్రాగునీటి సమస్య ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. రెండు రోజులకొకసారి మాత్రమే నల్ల వస్తోంది. అది కూడా సరిపడా రాకపోవడంతో వారాల తరబడి ప్రజలు నీటిలేక తీవ్ర కష్టాలు పడుతున్నారు. స్థానికులు చెబుతున్నట్లుగా,ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని,ప్రైవేట్ ట్యాంకర్లపై డబ్బులు వెచ్చించి ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడ..? అని నివాసులు ప్రశ్నిస్తున్నారు. భగత్‌నగర్ ప్రజలు ప్రభుత్వానికి స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో తీవ్ర ఆందోళనలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. ప్రజల నిత్యావసరమైన త్రాగునీటి కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భగత్‌నగర్ వాసులు డిమాండ్ చేస్తున్నారు.



## గణేష్ మండపంలో చదరంగం పోటీలకు విశేష స్పందన

కరీంనగర్,ఆగస్టు 31(వాయిస్ టుడే): కరీంనగర్ లోని పాత బజార్ గోల్డెన్ యూత్ సౌజన్యంతో జీనియస్ చెస్ అకాడమీ నిర్వహణలో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపంలో జరిగిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వివిధ ప్రదేశాల నుంచి 150 మందికి పైగా చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ పెద్దపల్లి తాసిల్దార్ రాజ్ కుమార్ చేతుల మీదుగా బహుమతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేశ్వర మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించిన గోల్డెన్ యూత్ నిర్వాహకులు అంబ్రిష్,టింకు మరియు జీనియస్ చెస్ అకాడమీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, డైరెక్టర్ అనుప్ కుమార్, గోల్డెన్ యూత్ నిర్వాహకులు అమ్రిష్, బాల కుటీర్ ఫౌండేషన్ శ్రీనివాస్, కోడూరు ప్రకాష్ గౌడ్, ప్రమోద్ కుమార్, రాపర్తి ప్రసాద్,సృజన్ కుమార్,న్యూరో ఫిజీషియన్ చంద్ర శ్రీనివాస్,తాటిపల్లి సతీష్ బాబు,చీఫ్ ఆర్బిటర్ అరుణ్, రేవిక్ నితిన్ ప్రభుచంద్ర స్వాతి పాల్గొన్నారు.

## గిరిజన నాయకులు భీమా సాహెబ్, బోడా మోహన్ నాయక్ ,శివరాజ్‌ల హౌస్ అరెస్ట్



కరీంనగర్, ఆగస్టు 31(వాయిస్ టుడే): బంజారా, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసివేయాలని ఆదివాసీ నాయకులు సోయం బాపూరావు, తెల్లం వెంకటరావు సుప్రీంకోర్టులో కేసు వేసిన విషయం పై రాష్ట్రస్థాయిలో గిరిజన సంఘాల నాయకులు, మేధావులు,న్యాయ నిపుణులతో ఈరోజు హైదరాబాదులో జరుగుతున్న చర్చ గోష్ఠిలో పాల్గొనడానికి కరీంనగర్ నుండి బయలుదేరిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్,జిల్లా అధ్యక్షుడు బోడా మోహన్ నాయక్, రాష్ట్ర నాయకులు శివరాజులను పోలీసులు హౌస్ అరెస్ట్ (గృహనిర్బంధం) చేశారు. ఈ సందర్భంగా బీమా సాహెబ్ మాట్లాడుతూ బంజారాలను ఎస్టీ జాబితా నుండి తీసివేయాలనడం చట్ట విరుద్ధమని అన్నారు. రెండు తెగల మధ్య వైశ్యామ్యాలు పెంచి శాంతి భద్రతలకు విగాథం కలిగించే విధంగా ప్రయత్నిస్తున్న ఆదివాసీ నాయకులు బాబురావు, తెల్ల వెంకటరావు లను అరెస్టు చేయాలని అన్నారు. బంజారా లంబాడీలను ఆక్ట్ నం.108/1976 పార్లమెంట్లో చట్టం ద్వారా ఎస్టీ జాబితాలో చేర్చారని ఇది చట్టబద్ధంగా జరిగిన ప్రక్రియ అని, దీనిపై రెచ్చగొట్టే చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని కోరారు దీనిపై రాష్ట్ర స్థాయిలో గిరిజన సంఘాల తరఫున ప్రభుత్వానికి త్వరలో కొన్ని సూచనలు కూడా చేస్తామని తెలిపారు. అక్రమ అరెస్టులను గిరిజనులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు



## ప్రధాని మోదీ మన్ కీ బాత్ వీక్షించిన కోలగని శ్రీనివాస్,కటకం లోకేష్

కరీంనగర్, ఆగస్టు 31(వాయిస్ టుడే): ఆదివారం ప్రసారమైన ప్రధాని మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ,బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆరేపల్లిలో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి వీక్షించారు. ప్రోగ్రాం అనంతరం స్థానిక నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 3 న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు కరీంనగర్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు కటకం లోకేష్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొండసత్యలక్ష్మి గార్డెన్స్ లో జరిగే బూత్ సమ్మేళన సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు , కార్యదర్శి ,సోషల్ మీడియా బాధ్యులు తప్పకుండా ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బత్తిని మహేష్ గౌడ్, బత్తిని రాజశేఖర్, సత్తినేని ప్రభాకర్, భారీ జితేందర్,కొత్తపల్లి వెంకటేష్, నాన్ వినోద్,బత్తిని మురళి,కొత్తపల్లి రాము,సత్తినేని సంతోష్,బత్తిని నరేష్ , పవన్, శేఖర్,కొత్తపెల్లి మహేష్,రాజు పాల్గొన్నారు.

## వినాయక నగర్ సేవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం




జమ్మికుంట ఆగస్టు 31 (వాయిస్ టుడే): జమ్మికుంటపట్టణ లోని మున్సిపల్ పరిధిలో గల కొత్తపల్లి 20వ వార్డులో వినాయక నగర్ సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అలాగే వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా పూజలు నిర్వహించారు. సమితి సభ్యులు మాట్లాడుతూప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజకార్యక్రమాల ను, నిర్వ హించి ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని, వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా పూజలు నిర్వహిం చి ఆబొజ్జ గణపయ్యనువేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండ సదానందం, యాళ్ల శ్రీనివాస్ రెడ్డి, బజ్జూరి శ్రీనివాస్, రంగు సత్యనారాయణ, తనుగుల రామారావు, అంబాల శ్రీరామ్, బైరం భాస్కర్, గూడూరి మల్లారెడ్డి, తాడెం రమేష్, రమణ చారి, నాంపల్లి ప్రకాష్, విజయగిరి నాగార్జున, రంగు ప్రవీణ్ , కందికట్ల శ్రీనివాస్, బుర్ర మల్లికార్జున్, అవినాష్, అంబాల వినయ్, అంబాల ఆదర్శ్, గురజాల రవల్, అంబాల అభిలాష్, బజ్జూరి మణికంఠ, ఆపిల్ శివ తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం

### కులమతాలకు అతీతంగా ఆత్మీయంగా గణేష్ మహారాజ్ జె అంటూ గణనాధుని నిమజ్జనం..

నాచారం ఆగస్టు31(వాయిస్ టుడే): మల్లాపూర్ గవర్నమెంట్ స్కూల్ పరిధిలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని మండపాన్ని ఏర్పాటు చేశారు. ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. ముందుగా విగ్నేశ్వరుని ఇష్టమైన వివిధ రకాల నైవేద్యాలు లంబోదరునికి సమర్పించారు అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేసి అందర్నీ ఆశీర్వదించారు. అన్నదాన ప్రసాదం కోసం భారీ ఎత్తున భక్తులు చేరుకొని విఘ్నేశ్వరుని ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం గణపతత్వం మోరియా అంటూ విఘ్నేశ్వరుని నిమజ్జన ఊరేగింపు భారీ ఎత్తున బ్యాండ్ మేళంతో బాణాసంచాకలుస్తూ కులమత బేధానికి అతీతంగా అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి ముత్యాలు చేస్తూ ముందుకు సాగారు. చర్లపల్లి చెరువులో గణనాధుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు అశోని కుమార్,అమర్ కుమార్. జాఫర్. మొహ్సిన్. జహంగీర్.మోయిజ్. నవాబు. రాంబాబు. సంతోష్. సనావుల్లా. శ్రీనివాస్ రెడ్డి. తాజ్ సద్దాం. ఫయాజ్. అజీమ్ కాలనీవాసులు పాల్గొన్నారు.



## పిల్లల గుండె ఆపరేషన్ సహాయం చేయాలని ఉన్నత లక్ష్యంతో జై బాల గణేష్ ఉత్సవ కమిటీ

### 10 తరగతి విద్యార్థుల కృషి నిజంగా ప్రశంసనీయం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రామచంద్రపురంకు చెందిన కొంతమంది స్కూల్ విద్యార్థులు జై బాల గణేష్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి, సమాజానికి స్ఫూర్తినిచ్చే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. సాధారణంగా గణేష్ ఉత్సవాలను తమ సంతోషం కోసం జరుపుకునే యువతకు భిన్నంగా, వీరు తమ కరుణామయ హృదయాలను చాటుకున్నారు. గుండె ఆపరేషన్లతో బాధపడుతున్న నిరుపేద పిల్లలకు సహాయం చేయాలనే ఉన్నత లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఒక చిన్నారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలనే సంకల్పం అనిరుధ్, ఆర్యన్, రాము, నిఖిల్ రెడ్డి, సాయి అనే విద్యార్థులు ఒక బృందంగా ఏర్పడి, గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల నుంచి విరాళాలు సేకరించి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ చందాల ద్వారా వచ్చిన ఆదాయంలో పండుగ ఖర్చులు పోగా, మిగిలిన డబ్బుతో ఒక చిన్నారికి గుండె ఆపరేషన్ చేయించాలనే అద్భుతమైన ఆలోచన చేశారు. రెండు సంవత్సరాల క్రితం కూడా వీరు ఇలాంటి ప్రయత్నమే చేశారు. అప్పుడు నిధులు సరిపోకపోయినా, మిగిలిన రూ. 31,000లను ప్రధానమంత్రి సహాయ నిధికి పంపి, గుండె ఆపరేషన్తో బాధపడుతున్న పిల్లల కోసం ఉపయోగించాలని కోరారు. అయితే, ఆ ప్రతిపాదనను తిరస్కరించడంతో తమ ప్రయత్నాలను ఆపలేదు.

ఈ కమిటీ సభ్యులు చెప్పిన దాని ప్రకారం, ప్రతి వినాయక మండపం నుంచి 10% నిధులను గుండె ఆపరేషన్లకు, వికలాంగులకు కేటాయిస్తే పేద, మధ్యతరగతి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. సాధారణంగా ఈ వయసులో యువత తమ వ్యక్తిగత విషయాలకే పరిమితమవుతారు. కానీ వీరు సమాజ శ్రేయస్సు కోసం, తోటివారి కష్టాలను తీర్చడం కోసం ఆలోచించి, ఆ దిశగా అడుగులు వేయడం నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ ప్రయత్నం ద్వారా వారు కేవలం నిధులు సేకరించడమే కాకుండా, సమాజంలో సేవా భావాన్ని, సామాజిక బాధ్యతను కూడా చాటి చెప్పారు.

## రుద్రారం గ్రామ స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

పటాన్ చెరు : పటాన్చెరు మండల రుద్రారం గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని స్నేహ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సందీప్ గౌడ్ మరియు యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి మండపంలో ఆ గణనాధుని కి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత స్వప్న నరేష్ రజిని కిరాణా జనరల్ స్టోర్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు స్నేహ యూత్ గణపతి మండపం ఆవరణంలో భజన సంకీర్తనలతో భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వెంకన్న, మాజీ ఎంపీటీసీలు హరి ప్రసాద్ రెడ్డి మన్నె రాజు, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య మాజీ వార్డు సభ్యులు సందీప్ గౌడ్ శ్రీనివాస్ లక్ష్మారెడ్డి, రామ్ గోపాల్, ప్రభు, నారాయణరెడ్డి, పే%శీ%టేష్,నందీశ్వర్ ప్రభు, నాగరాజ్ గౌడ్, నరసింహా గౌడ్, నరేష్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, శివలింగం, జ్ఞానేశ్వర్, నరసింహారెడ్డి, వడ్ల కుమార చారి, వెంకట్ రెడ్డి,మరియు స్నేహ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, గ్రామ ప్రజలు, వినాయక మండపల సభ్యులు, వివిధ సంఘాల యువకులకు, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం

**అతి పెద్ద మరో హామీ నెరవేర్చిన కాంగ్రెస్**

**నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు**

**బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్సే.**

**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి**

**గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం**



కరీంనగర్, ఆగస్టు 31(వాయిస్ టుడే): పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని,అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేసిందని ఆయన అన్నారు.. శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్లో సంబరాలు జరిపారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీసీలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ముందుకు వెళ్తుంటే బీఆర్ఎస్, బిజెపి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని గతంలో బీసీ బిల్లు ఆర్డినెన్సు అడ్డుకున్నాయని నరేందర్ రెడ్డి ఆరోపించారు.బీసీలకు అసలైన న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, బిజెపి మాత్రం కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు..బీసీ బిల్లు ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం తెలపకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని, దీంతో రాష్ట్రపతి దగ్గర అలాగే పెండింగ్లో ఉందని అన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం తో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం సుగమం అయిందని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వం కాళ్లల్లో కట్టెలు పెట్టకుండా బీసీలకు న్యాయం చేసే అంశంలో బిజెపి బీఆర్ఎస్ తమతో కలిసి రావాలని కోరారు.బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ కు అండగా నిలవాలని అన్నారు.బీసీల నోటికాడి ముద్ద లాక్కునే ప్రయత్నం చేయొద్దని భవిష్యత్ తరాలు క్షమించవు అన్నారు.సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిపిన సంబరాల కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖంరోద్దీన్,చర్ల పద్మ,కుర్ర పోచయ్య,శభాన మహమ్మద్, ఆస్థాపురం తిరుమల, నెల్లి నరేష్, పెద్దిగారి తిరుపతి,వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, మిరాజ్,షెహన్షా,చింతల కిషన్, చర్ల లింగయ్య భారీ,బషీర్, లింగమూర్తి, ఫహాద్, అజీం, తాళ్లపల్లి శ్రీకాంత్, అంజయ్య,సాయిరాం ఖలీల్,శిల్ప,సిటీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొర్రెలఫామ్స్ ఏర్పాటుకు రుణాలు అందజేయాలి

**జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్**

తొర్రూరు, ఆగస్ట్ 31 వాయిస్ టుడే : గొల్ల కురుమ యువతకు గొర్రెల ఫామ్స్ పెట్టుకోవడానికి ప్రభుత్వాలు ప్రత్యేక రుణాలు అందజేసి గొల్ల కురుమ యువతను ఆదుకోవాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని హరిపిరాల గ్రామంలో జిఎంపిఎస్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం తోట అశోక్, వల్లపు యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ, గొల్ల కురుమ యువత ప్రభుత్వ ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని వారిని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం నిరుద్యోగ గొల్ల కురుమ యువత ను ఆదుకోవడం గొర్రెల ఫాన్స్ పెట్టుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 లక్షల రూపాయలతో 50 శాతం సబ్సిడీతో ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అంతేకాకుండా 50 సంవత్సరాలు నిండిన గొర్ల కాపరులకు 5000 రూపాయల పెన్షన్ అందజేయాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నుండి గొర్రెలు,మేకలకు ఉచిత నట్టాల మందులు పంప్పినిచెయ్యలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గొల్ల కురుమలందరూ ఐక్యతగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని గొల్ల కురుమ యువతకు సూచించారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా నిలబడ్డ గొల్ల కురుమలను గెలిపించుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, రాఘవులు, సుంచు బిక్షపతి, ముఖేష్, విష్ణు, శ్రీకాంత్, లోకేష్, కుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## "సైకిల్ తొక్కుదాం- ఆరోగ్యాన్ని పెంపొందించుకుందాం".

**–కోడి మాల శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి**

వరంగల్ ( వాయిస్ టుడే) ఆగష్టు 31 : జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఏవి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "ఆరోగ్యవంతమైన దేశం కోసం ఆరోగ్యవంతమైన యువత" అనే అంశంతో కళాశాల నుండి పోచమ్మ మైదాన్ ,ఎంజిఎం సర్కిల్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ యువజన శాఖ ఆదేశాల మేరకు ఆరోగ్యవంతమైన భారతదేశం కోసం ఆరోగ్యవంతమైన యువత నినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించబడుతుందనీ దీని యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ రోజు కనీసం 30 నిమిషాలు లేదా రెండు నుంచి ఐదు కిలోమీటర్ల వరకు సైకిల్ తొక్కినచో ఆరోగ్యంగా ఉంటారని ఎన్నో అధ్యయనాలు, వైద్యుల సలహా మరియు గణాంకాలు తెలియజేస్తున్నాయని దీనివల్ల రూపాయి ఖర్చు లేకుండా 100%ఆరోగ్యంతో పాటు ఆరోగ్యవంతమైన కలుషిత రైత వాతావరణం లభిస్తుందని, ఎన్నో ట్రాఫిక్ ఇబ్బందులు ,పొల్యూషన్ తగ్గుతుందని మరియు సేవ్ ఆయిల్ తో ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఇది దోహదపడుతుందని తెలియజేస్తూ వాలంటీర్లు సైకిల్ తో ఆరోగ్యం అనే నినాదాలు చేస్తూ "జీరో ఖర్చు" "జీరో పొల్యూషన్" మరియు "100% ఆరోగ్యం" లభిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు దేవి శ్రీ ప్రసాద్, %చీ%.క్రాంతి, %ఖ%.సాకేత్ ,సాయి హర్షిత్, అర్జున్ కార్తికేయ, రాజ్ కుమార్ ,నీరజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇరవైనాలుగు గంటల్లో గర్భిణి మహిళను హత్య చేసిన నిందితుల అరెస్ట్



ఇల్లందకుంట ఆగస్టు 31 (వాయిస్ టుడే): ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రబోయిన రాములు(40) కథలు చెప్పుకుంటూ జీవిస్తాడు. 20 సంవత్సరాల క్రితము రాములుకు కనగర్తి కి చెందిన రేణుక (38)తో వివాహం జరుగగా వారికీ అభిలాష్ (21), బన్నీ తేజ (19) అను ఇద్దరు కుమారులు ఉన్నారు. రాములు అప్పుడప్పుడు వరంగల్ వెళ్లి వస్తున్న క్రమంలో అక్కడే ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి కి చెందిన పెళ్ళై భర్తతో వేరుగా ఉంటున్న ఎస్సి కులానికి చెందిన ముద్రబోయిన తిరుమల(32)తో పరిచయం పెరిగి 8 సంవత్సరాల క్రితం ఆమెను తనకు మొదట పెళ్లి అయిన విషయం దాచి తిరుమలను రెండవ వివాహం చేసుకొని టేకుర్తిలో వేరు కాపురం పెట్టారు, ఈ క్రమంలో రాములు మొదటి భార్య మరియు కొడుకులు ఆమెపై కక్ష్య పెంచుకొని ఆమెతో తరచు గొడవ పడుతుండేవారు. ఈ క్రమంలో తిరుమల గర్భవతి అయి ప్రస్తుతం 7 నెలల గర్భవతిగా ఉంది. మొదటి నుండి తిరుమలకు గర్భం రావడం ఇష్టం లేని రాములు , అప్పటికే తిరుమల పై కక్ష్య పెట్టుకున్న మొదటి భార్య, ఆమె కుమారులు తిరుమలను ఎలాగైనా చంపేయాలని నిర్ణయించుకొని రాములు చిన్న కుమారుడైన బన్నీతెజను తిరుమలను చంపడానికి ప్రేరేపించి అదను చూసి ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో ముందుగానే ఆన్లైన్ లో కొనుకున్న కత్తితో బన్నీతెజను పంపించి ఆమెని విచక్షణరహితంగా గొంతు కోసి , కత్తితో పొడిచి చంపివేశడు. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసుకున్న ఇల్లందకుంట పోలీస్ లు, హుజురాబాద్ ఇంచార్జి ఏసీపీ శ్రీనివాస్ జీ అద్వర్యంలో పారిపోతున్న నిందితులను పట్టుకొని అరెస్ట్ చేసి వారి నుండి నేరానికి ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనపర్చుకుని నింధులను కోర్టులో హాజరుపరచనైనది . ఇట్టి కేసులో నేరం జరిగిన తర్వాత అతి తక్కువ సమయంలో చాకచక్యంగా వ్యవహారించి నిందితులను పట్టుకున్న జమ్మికుంట రురల్ సీఐ కె. లక్ష్మినారాయన మరియు ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్కి పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జమ్మికుంట సీఐ రామకృష్ణ, హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్, వీణవంక, సైదాపూర్ ఎస్సైలు తిరుపతి , సి హెచ్ తిరుపతి లు పాల్గొనడం జరిగింది.

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న జాతీయ బృంద గీతాల పోటీలు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 31 : భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న బృందగీతాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి సుధీర్ కుమార్ తెలిపారు. బివిపి జిల్లా స్థాయి సమావేశం ఆదివారం హనంకొండ కెఎల్ఎన్ రెడ్డి కాలనీలోని డేఫిడల్ హైస్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ, బీవీపీ రాష్ట్ర శాఖ ఆదేశాలను సారం విద్యార్థులకు జాతీయ బృంద గీతాల పోటీలను నిర్వహించి బహుమతుల అందజేయనున్నట్లు పేర్కొన్నారు.హనంకొండలోని సామ జగన్మోహన్ హాల్లో నిర్వహించనున్న ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయవలసిందిగా కార్యదర్శి కే సత్యనారాయణ కోరారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను కన్వీనర్ కమలా మనోహర్ 9440604347 లేదా 9866660374 కు పంపాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో బి వెంకట్ రెడ్డి, చంచల అగర్వాల్, సంతోష్ రెడ్డి రామారావు, అజితారాణి, వివేకానంద ప్రసాద్, ఎం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం నూతన నియోజకవర్గ మండల కమిటీల నియామకం

**– జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

వరంగల్ / నర్సంపేట (వాయిస్ టుడే) ఆగష్టు 31 : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో మండల ఇంచార్జీ చెన్నూరి రవి, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ల నూతన కమిటీ ల సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ జిల్లాలో మండలాల వారీగా నూతన కమిటీల నియామకంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండల కమిటీని ఎన్నుకుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కూడా అన్ని మండలాల్లో బీసీల బలోపేతం కోసం ఉత్సాహంగా పని చేసే వారికి అవకాశాలు కల్పిస్తామని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా చెన్నూరి రవి, జిల్లా కార్యదర్శిగా కౌడగాని రాజీరు, నర్సంపేట డివిజన్ యూత్ అధ్యక్షునిగా చెట్టబోయిన రఘు లతో పాటు చెన్నారావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకుకోవడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. మండల నూతన అధ్యక్షుడిగా బర్ల యాకయ్య, ఉపాధ్యక్షులుగా పులి రమేష్, ముత్యం చేరాలు, ప్రధాన కార్యదర్శిగా చామంతుల రమేష్, కార్యదర్శిగా గొర్రె నవీన్, మండల కార్మిక సంఘం అధ్యక్షునిగా బండి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షునిగా బోనగిరి శరత్, ఉపాధ్యక్షుడిగా ఎగితి రాము, ప్రధాన కార్యదర్శి గా దాసరి రాము లను ఎన్నుకుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, బీసీ జిల్లా నాయకులు మరుపల వీరస్వామి, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముంజ లక్ష్మి, కారుపోతు శ్రీదేవి, మీరాల కుమారస్వామి, కంచ యాదగిరి, కుండెడు మల్లేష్, మీరాల వెంకన్న, గుర్రం రవి, బుర్ర సుదర్శన్ గౌడ్, చీకటి నందు, జంపాల నవీన్, పొలిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకి అండగా ఉంటాం

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 31 : వరంగల్ నగరంలో రామన్నపేటలోని రఘునాథ్ కాలనీకి చెందిన బీజేవైఎం కార్యకర్త ఎలకలపెల్లి సురేష్ ఇల్లు శుక్రవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోగా, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదివారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఘటన స్థలాన్ని బాధితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదితుడు సురేష్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అయ్యిందనీ,ఈ దురఘటన బాధాకరం అని అన్నారు. సురేష్ కుటుంబానికి బీజేపీ అండగా ఉంటుందని ఆర్థిక సాయాన్ని అందించారు. సురేష్ పొట్టకూటి కోసం చేసుకునే చిరు వ్యాపార సామాగ్రి, నిత్య అవసర వస్తువులు, ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మేయర్ డివిజన్లో అగ్ని ప్రమాదం జరిగిన స్పందించకపోవడం, స్థానిక ఎమ్మెల్యే బాధితులను కలవకపోవడం వారి బాధ్యతరాహిత్యం అని విమర్శించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మరియు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కనీసవేతనాల జీవో అమలు చేయకపోవడం సిగ్గుచేటు

తొర్రూరు, ఆగస్ట్ 31 (వాయిస్ టుడే) :గత 18 నెలలుగా తెలంగాణ ప్రభుత్వాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సుమారు 60 లక్షల మంది కార్మిక వర్గానికి కనీస వేతనాల జీవోను అమలు చేయకపోవడం సిగ్గుచేటని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె సూర్యం అన్నారు. మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం తొర్రూరులో జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యం విలేకరులతో మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ప్రభుత్వం బీరువాలో పెట్టిన కనీస వేతనాల జీవోలను అమలు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేడు విస్మరించటం లక్షలాదిమంది కార్మిక వర్గానికి వారి కుటుంబాలకి తీరని అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ప్రజా పరిపాలన అంటూ అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పని స్థలాలలోకనీస వసతులు కల్పించని కారణంగా వందల మంది అకాల మరణాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను ఆదుకోవడంలో కనీస శ్రద్ధ కూడా చూపటం లేదన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని కనీస వేతనం అందేటట్టు బాధ్యత నాది అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాటలు నీటి మీద రాతలుగా




మారినాయన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు మూడు నాలుగు నెలలుగా వారికి అందక వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది కార్మిక వర్గానికి ప్రావిడెంట్ ఫండ్(పిఎఫ్) సౌకర్యం ప్రభుత్వం విఫలమైందని ఇది రాజ్యాంగ ఉల్లంగనేనని అన్నారు. సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేస్తానని ఇచ్చిన హామీని మోడీ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. నూతన లేబర్ కోడ్స్ వల్ల ప్రమాదంలో పడుతున్న కార్మిక హక్కులను కాపాడటం కోసం ఐక్య సమరశీల పోరాటాలను దేశ కార్మిక వర్గం ఆలోచిస్తుందని అన్నారు. సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీల లాభాల కోసం కార్మిక చట్టాలనురద్దు చేసిన మోడీ దేశంలోని కోట్లాదిమంది కార్మికుల జీవితాలలో పెద్ద ఎత్తున కల్లోలం సృష్టించిందని అన్నారు. కార్మికుల శ్రమ శక్తిని దోచుకుంటూ మతాల మధ్య కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం అప్రజాస్వామికం కార్మిక వర్గ పోరాటాలను తీవ్రతరం చేయడానికి తన శక్తివంచన లేకుండా దేశవ్యాప్తంగా కృషిని తీవ్రతను చేస్తుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి,కార్యదర్శి బిల్లాకంటి సూర్యం, ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య, అరవపల్లి వెంకన్న ,పాడియా బీకు , వేర్పుల మహేందర్ ,పూనం రవికుమార్ తదితరులు హాజరయ్యారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీర్మానాలను ఆమోదించారు.

## గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం మండల కార్యదర్శి హుస్సేన్



హుజూర్ నగర్ ఆగస్టు 31 (వాయిస్ టుడే ప్రతినిధి): గ్రామాలలో పేరుకుపోయినప్రజా సమస్యలను పరిష్కరించలేక డబ్బు లేదని సాకుతో అధికారులు చేతులెత్తే సారని ప్రత్యేక నిధులు కేటాయించి వార్డులలో బురదమయంగా ఉన్నరోడ్లుకు మట్టి పోయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి. బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన .హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హుజూర్ నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఆదివారం ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు సిసి రోడ్లు వార్డులలో డ్రైనేజీ లేక రోడ్లపైనే నీళ్లు ఆగి దోమలు విపరీతంగా ఉన్నాయని అన్నారు గ్రామాలలో వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు డ్రైనేజీల పుడిక తీసి నెల రోజులు అవుతున్న ఇంతవరకు చెత్త కుప్పలు ఎత్తలేదని అన్నారు ఇటీవల కురిసిన వర్షాలకు విపరీతంగా దోమలు వచ్చాయని గ్రామంలో దోమల మందు స్ప్రే చేయాలని అన్నారు గ్రామంలో కుక్కలు విపరీతంగా ఉండి పిల్లలను పెద్దలను కరుస్తున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు అట్లాగే గ్రామంలో కోతుల బెడద పరితంగా ఉందని ఇంట్లో ఇంకా బయటికి వెళ్దామంటే పిల్లలకు పెద్దలకు కోతులతో భయపడాల్సి వస్తుంది అని అన్నారు నీళ్లు కూడా సక్రమంగా రావట్లేదని అన్నారు అధికారులు స్పందించి గ్రామంలో మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం శ్రీకూరు తిరపయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పోపా నూతనకార్యవర్గం ఎన్నిక

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని మార్కండేయ పంక్షన్ హాల్ లో ఆదివారం రాయికల్ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(పోపా) సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోపా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా దాసరి రామస్వామి, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీపతి రాఘవులు, ఉపాధ్యక్షులుగా సామల్ల గంగాధర్, ఉపాధ్యక్షురాలిగా మాచర్ల స్వప్న, ప్రదాన కార్యదర్శిగా సిరిపురం మహేష్, సంయుక్త కార్యదర్శిగా సింగని రాందాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా దావనపల్లి సురేందర్, ప్రచార కార్యదర్శిగా ఉషకోల రాము, కోశాధికారిగా దాసరి కృష్ణహరి, కార్యవర్గ సభ్యులుగా కడకుంట్ల జగదీశ్వర్, చిలుక సత్యం, కడకుంట్ల అభయ్ రాజ్, దాసరి ఉమాదేవి, ఆడేపు సుజాత, కస్తూరి రేవతి, సాంస్కృతిక కార్యదర్శిగా బాలె దేవేందర్, క్రీడల కార్యదర్శిగా తాటిపాముల శ్యామ్ సుందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల రమేష్, కట్కం భూమేశ్వర్, ఉదుత రమేష్, సింగని రమేష్, గాజింగి రాజేశం, ఎలిగేటి రాజకిశోర్, గుట్ట సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

## పార్ట్ టైమ్ జాబ్ అంటూ వాట్సాప్‌లో మెసేజ్. 70.000 పోగొట్టుకున్న ఓ వ్యక్తి



రామకృష్ణాపూర్ ఆగస్టు 31 (వాయిస్ టుడే): వర్క్ ఇండియా పేరుతో పార్ట్ టైం జాబ్ అని నమ్మించి డబ్బులు దండుకున్న ఘటన రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు ఆదిల్ పేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వాట్సాప్ లో వర్క్ ఇండియా అనే పేరుతో పార్ట్ టైం జాబ్ ఆఫర్ ఉందంటూ వాట్సాప్ లో ఒక ప్రకటన వచ్చింది. పంపిన లింకు ద్వారా రివ్యూస్ ఇవ్వాలని వాటిని స్క్రీన్ షాట్ తీసి పంపితే రోజుకు 3000 నుంచి 6000 వరకు సంపాదించవచ్చని, దీనికోసం ముందుగా 1500 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, తెలుపగా బాధితుడు 1500 రూపాయలు చెల్లించాడు. అలా నాలుగు దఫాలుగా 70.000 పంపించాడు. ఆ తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినప్పుడు స్పందించకపోవడంతో మోసపోయినట్టు గ్రహించి బాధితుడు రామకృష్ణాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద లింకులను ఓపెన్ చేయకూడదని, మోసపోతే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేయాలని, డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ సైబర్ క్రైమ్. గౌట్. ఇన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పద్మశాలి సంఘం వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ గుండు చందన

### నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా గుండు పూర్ణచందర్




వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 31 : ఆర్థికంగా పరస్పరం సహకరించుకోవడానికి పరపతి సంఘాలు ఎంతో ఉపయోగపడతాయని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం అభివృద్ధి కొరకు సంఘ కార్యవర్గంతో పాటు సభ్యులందరూ సహకరించుకోవాలని కోరారు. ఆదివారం రంగసాయిపేటలోని కాంక్ష కన్వెన్షన్ హాల్ లో పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం 24వ వార్షికోత్సవం, 12వ మహాసభ సంఘం అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగినది. ఈ వార్షికోత్సవ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించడం అయినది. అనంతరం పరపతి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా రెండవసారి అధ్యక్షులుగా ఎన్నికైన గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ 2001 సంవత్సరంలో రంగసాయిపేట, శంభునిపేటలో ఉన్న పద్మశాలీలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఆనాడు ఉన్న పెద్దలు కీ.శే. బిట్ల వెంకటయ్య, కీ.శే. కేదాసి ఉప్పలయ్య, కీ.శే. చింతల రాజయ్య, ఆడేపు వెంకటస్వామి లు ఈ పరపతి సంఘాన్ని స్థాపించారని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీతో పాటు సభ్యులందరిపై ఉందని అన్నారు.



పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం, రంగసాయిపేట, శంభునీపేట నూతన కార్యవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఆడెపు వెంకటస్వామి, అధ్యక్షులుగా గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శిగా పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కోశాధికారిగా దేవులపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా గుండు శ్రీరంగం, పసుపునుటి కోటేశ్వర్, సహాయ కార్యదర్శులుగా కోమాకుల పూర్ణకుమార్, దేవులపల్లి సత్యనారాయణ, వలుపదాసు రాజశేఖర్, వనం వేణు, అనుమాండ్ల ఉపేందర్, పలుపదాసు కృష్ణ, గుండు మోహన్, దేవులపల్లి శ్రీనాథ్, ఆర్గనైజర్లుగా చిమ్మని చంద్రమౌళి, దేవులపల్లి రవీందర్, కందగట్ల శ్రీరాములు, చిమ్మని పెద్దిరాజు, సహాయ కోశాధికారులుగా అనుమాండ్ల రమేష్, బూర రవీందర్, గుండు సురేష్, కార్యవర్గ సభ్యులుగా గుండు సదానందం, గుండు సత్యనారాయణ, పరికిపండ్ల రమేష్, పరిమళ గౌరమ్మ, బలబద్ర నిర్మల, దేవులపల్లి శ్రీకాంత్, కూరపాటి సమ్మయ్య, వనం నరసయ్య, కందగట్ల రాజ్ కుమార్, వనం శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికల అధికారులుగా పసుపునుటి కోటేశ్వర్, దేవులపల్లి దయాకర్ లు వ్యవహరించినారు.



## మారథాన్ విజేతకు వాకర్స్ సన్మానం

తొర్రూరు, ఆగస్ట్ 31 వాయిస్ టుడే : ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన మారథాన్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు, తొర్రూర్ కి చెందిన పోలీస్ శాఖ హోంగార్డు ఇస్లావత్ రమేష్ ను తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రమేష్ ఈనెల 24న హైదరాబాదులో జరిగిన ఎన్ఎండిసి హైదరాబాద్ 14వ ఎడిషన్21.1 కిలోమీటర్ల మారథాన్ లో పాల్గొని ప్రతిభ కనబరిచి పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి రవీందర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన, మత్తు వ్యసనాలకు పోకుండా రోజు వ్యాయామం చేసి క్రీడలలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. రమేష్ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, కార్యదర్శి ఏ నాగిరెడ్డి, కోశాధికారి రాములు సభ్యులు బోడ బాలాజీ , సుధాకర్ , రాములు, కృపాకర్ రాజు, శీను యాకూబ్ అలీ, వెంకన్న, ఉపేందర్, సోమేశ్వరరావు,రవి, యాకన్న, భాస్కర్ రెడ్డి, వీరన్న, మంగమ్మ, సోమనర్సయ్య, వెంకట్ , కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక పూజ అన్నదాన కార్యక్రమము

తొర్రూర్ వాయిస్ టూడే ఆగష్టు 31: గణేష్ కమిటీ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో గణపతి నవ రాత్రి ఉత్సవాలు భాగం గా ఘనం గా సామూహిక పూజ,అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.,గణేష్ అసోసియేషన్ 6 వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిత్యా



ప్రసాదం,నిత్య లక్ష్మీ గణపతి హోమం (నవ-రాత్రులు) నిర్వహిస్తున్నా మన్నారు.గత ఆరు సంవత్సరాలు గా పర్యావరణాన్ని కాపాడాలని ముఖ్య ఉద్దేశం తో మట్టి గణపతి ని ప్రతిష్టిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమం లో మహిళ లు,భక్తులు,కమిటీ ఆధ్వర్యం లో పూజ లో పాల్గొన్నారు.గణపతి పూజ కు ముఖ్య అతిథి గా వచ్చిన మాజీ జడ్ పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ వివాహ వార్షికోత్సవ సందర్బంగా ఘన సన్మానం చేయడం జరిగింది.ఆనంతరం అక్కడికి వచ్చిన 200 మంది కి గారె వీరస్వామి-మధన కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు,జి వీరస్వామి, మదన, రాజు, శివసాయి, ఉమ, రాజు, కిరణ్, జి.యాకయ్య,జి.నర్సయ్య,అనిల్,నందు,రాములమ్మ,భాగ్యమ్మ,రాములమ్మ,పద్మ,యశోద, పద్మ,సాయిరాం,శోభ,భరత్,సునిత,పద్మ,సౌందర్య,బాబురావు,ముత్తమ్మ,రమేష్,పద్మ,శివాజీ,మహేష్,సాయిలు,రాజ్ కుమార్,తదితరులు,పాల్గొన్నారు.




## రోడ్‌పై గుంతలు అదుపు తప్పిన బస్సు.. డ్రైవర్ మృతి



దంతాలపల్లి ఆగస్టు31(వాయిస్ టుడే):-దంతాలపల్లి స్థానిక మండల కేంద్రంలోని ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి సుమారు తొమ్మిది గంటల సమయంలో ఖమ్మం పెళ్లికి వెళ్లి వస్తున్న బస్సు రోడ్ పై ఏర్పడిన గుంతను తప్పియ్య బోయి అదుపు తప్పి బస్సు ఇంటిలోకి దూసుకువెళ్లింది ఇంటి కప్పు కోసం ఏర్పాటు చేసిన రేకు డ్రైవర్ మెడను తాకి మెడ కోతకు గురికావడంతో అధిక రక్త స్రవం ఐ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయంపై ఆదివారం మృతుడి భార్య పిర్యాదు మేరకు శ్రీమతి బుసమల్ల శ్రావణి సూరారం గ్రామం ఎల్కతుర్తి మండల నివాసి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని స్థానిక ఎస్సై పి.రాజు తెలిపారు.వివరాలలోకివెలితే శనివారం తన యొక్క భర్త బుసమల్ల దేవరాజు వయసు 30 సంవత్సరాలు, ప్రైవేట్ డ్రైవర్ గా పని చేస్తున్నాడని బస్సు నెంబర్ టీఎస్03-యూసీ- 2743 నెంబర్ గల దానిని నడుపుకుంటూ ఖమ్మం వెళ్లి అక్కడ పెళ్లికి తీసుకెళ్లి, పెళ్లి అనంతరం, పెళ్లి వారిని, వారి బంధుమిత్రులను తీసుకొని హనుమకొండకు తిరిగి వస్తుండగా రాత్రి సుమారు 9 గంటల సమయంలో తన భర్త రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించే క్రమంలో నియంత్రణ కోల్పోయి తూర్పాటి ఎలమంచి అనే అతని రేకుల షెడ్డును ఢీకొట్టగా తన భర్తకు రేకు గొంతు వద్ద కోసుకొని తీవ్ర రక్తస్రావమై చనిపోయాడని బస్సులో వెళ్లిన మూల శివశంకర్ కు స్వల్ప గాయాలైనవని దరఖాస్తు ఇవ్వగా ఎఫ్ఐఆర్ జారీ రిజిస్టర్ చేయడమైనదని ఆయన అన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 31: భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ, ఈ రోజు ఉదయం 9 గంటలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నదని ఆయన తెలిపారు.

ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉద్ధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల




అధికారులు ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు:

**సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం**
**- 08743-232444**

**వరదల కంట్రోల్ రూమ్ - 7981219425**

**జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ**
**- 08744-241950**

**ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం**
**- 7995268352**

ప్రజలందరూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

## గాంధీభవన్ ధర్నాకు అడ్డుకట్ట.. శంకర్‌పల్లిలో రమ్య రెడ్డి గృహనిర్బంధం



చేవెళ్ల... ఆగస్టు 31(వాయిస్ టుడే)చేవెళ్ల నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమ్యరెడ్డిని శంకర్‌పల్లి పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు ఆదివారం గాంధీభవన్ లో ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేశారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆమె నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆమె బయటకు రాకుండా ఇంటి చుట్టూ గట్టి బందోబస్తు నిర్వహించారు.



శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామంలోని యువసేన ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని ఆదివారం రాత్రి శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం మండపంలో గ్రామ మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు. - చేవెళ్ల, (వాయిస్ టుడే)

## మున్నూరు కాపు సభ్యత్వ నమోదు కార్యక్రమం



హుజూర్ నగర్ ఆగస్టు 31 ( వాయిస్ టుడే ప్రతినిధి): మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టా కిషోర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవులపాటి రామారావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణలో మున్నూరు కాపు జనాభా తక్కువ చేసి చూపించారని ఆరోపించారు. రాష్ట్రంలో 25 లక్షల పైగా మున్నూరు కాపు జనాభా ఉందని తెలిపారు. జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో, స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ కు నిధులు విధులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మున్నూరు కాపులకు ప్రాధా న్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో సభ్యత్వ నమోదును 15 రోజుల్లో పూర్తి చేసి జిల్లా కేంద్రం లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మున్నూ రు కాపులు రాజకీయాలకతీతం గా సభ్యత్వాలు పొంది సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాలేటి రామారావు, జిల్లా ప్రచార కార్యదర్శి కొట్టు బాబు, జిల్లా నాయకులు గోపిశెట్టి తిరు పతి వెంకయ్య, బాల వెంకటేశ్వ ర్లు, కోలా శ్రీను, కే వీరయ్య, చిల కల వీరస్వామి, తదితర నాయ కులు పాల్గొన్నారు.



## టీం ద్రోణ యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి గరకతో పూజలు

ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల/వాయిస్ టుడే రిపోర్టర్: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ముందు టీం ద్రోణ యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి 11 కిలోల గరకతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అక్షయ్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి ,ఆకాష్ ,మణిదీప్, అజయ్ రెడ్డి ,యశ్వంత్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

# 26 గేట్ల ద్వారా నీటి విడుదల



**సాగర్ అందాల అద్భుత దృశ్యాలను చూసి తిలకిస్తున్న పర్యాటకులు**

నాగార్జునసాగర్ ఆగస్టు 31 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది,ఆదివారం సాయంత్రానికి, ప్రాజెక్టు,ఇన్ ఫ్లో 305,063 క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు, అదేవిధంగా ఔట్ ఫ్లో,246,997, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది, 26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా,256,746,లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇందులో,నాలుగు గేట్లు పది అడుగులు, ,22 గేట్లు5 అడుగులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, కాగా ప్రస్తుత నీటిమట్టం 586.70 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 303.9495, టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 5,156,క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు, మెయిన్ పవర్ హౌస్ ద్వారా 32,642,క్యూసెక్కులు.

ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి భారీగా నెలకొంది. నాగార్జునసాగర్‌లో భారీగా పర్యాటకుల సందడి నెలకొంది నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో అందులో ఆదివారం వీకెండ్ కావడంతో పర్యాటకులు భారీగా తరలివచ్చారు,రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకుల సందడి నెలకొంది,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలలో పర్యాటకుల తాకిరి భారీగా పెరిగింది,కృష్ణమ్మ జలధార అద్భుత జల దృశ్యాలు చూసి పరవశించిపోతున్న పర్యాటకులు,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ప్రధాన వ్యూ పాయింట్ వద్ద వారి సెల్ ఫోన్లలో,ప్రాజెక్టు కృష్ణమ్మ అద్భుత దృశ్యాలను సెల్ఫీలు దిగుతూ,ఆ చిత్రాలను వారి మొబైల్ ఫోన్లో బంధించారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లో పర్యాటకులు బుద్ధవనం ప్రాజెక్టు వ్యూ పాయింట్, శివాలయం మీదుగా జల విద్యుత్ కేంద్రం వరకు,మరియు,న్యూ బ్రిడ్జి,బోటింగ్ పాయింట్, ఎత్తిపోతల జలపాతం,అణుపు,ప్రాంతాలలో పర్యాటకులు భారీగా సందడి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద ఉధృతి,సాయంత్రానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది,ఆదివారం సాయంత్రానికి ప్రస్తుతం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,3,00,976,క్యూసెక్కుల నీరు వరద ప్రవాహం కొనసాగుతుంది.



## మహా అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ ఆగస్టు 31 వాయిస్ టుడే ప్రతినిధి: హుజూర్ నగర్ పట్టణంలోని 17వ వార్డులోని నిమ్మ తోట బజారులో మహిళలగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు లడ్డు పాటను వేలం ద్వారా మరియు డ్రా ద్వారా భక్తులు కైవసంచేసుకున్నారు అనంతరం మట్టపల్లి కృష్ణానది లో గణేష్ నిమజ్జనని కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రధాన రహదారులలో కోలాటాలతో డబ్బులతో జై గణేశా పాటలతో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుధారాణి. అరుణ జ్యోతి చేపూరి పద్మ చామర్తి అనిత అన్నపూర్ణ కోటమ్మ విజయలక్ష్మి వెంకట జ్యోతి తదితరులు పాల్గొన్నారు



## మైలారంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

శాయంపేట (వాయిస్ టుడే): మండలంలోని మైలారం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దిగ్విజయంగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 5 రోజైన ఆదివారం సాయంత్రం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామంలోని ప్రజలందరూ అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## యూరియా కొరతపై ధర్నా

రేగొండ (వాయిస్ టుడే): రైతులకు యూరియా అందించాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేగొండ ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా కోసం కేంద్రాల వద్ద క్యూ కడుతున్నారన్నారు.రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉన్నందున వానా కాలం పంటకు సరిపడా యూరియా వ్యవసాయ సహకార సొసైటీల ఎలాంటి ఆంక్షలు లేకుండా అందుబాటులో వుంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువులు అందించడంలో విఫలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బి ఆర్ యస్ నాయకుల తీరుపై ప్రజల ఆగ్రహం**

యూరియా సరఫరా కేంద్ర లోనే ఆగిపోయిన బి ఆర్ స్ నాయకులు కేవలం రాజకీయ లబ్ధి కోసం మాత్రమే గ్రామాలలోని రోడ్లపై ధర్నాలు చేస్తున్నారని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కేవలం రాజకీయాల కోసం మాత్రమే రైతులను వాడుకుంటున్నారని ధర్నా చేస్తున్న నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.



## ఫ్రెండ్స్ కప్ సీరీస్‌లో ఐ.యల్.పి.ఏ ఘన విజయం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 31 స్థానిక ప్రకాశం స్టేడియం లో ఫ్రెండ్స్ కప్ సీరీస్ లో భాగంగా ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ ,టీం ఐ.యల్.పి.ఏ.11 మీడియా 11 మ్యాసీవ్ టీం మధ్య జరిగిన టి-20 మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐ.యల్. పి.ఏ నిర్ణీత 16 ఓవర్లలో 162/7 చేసి మీడియా ముందు 163 పరుగుల విజయ లక్ష్యం ఉంచింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన మీడియా 11 మ్యాసీవ్ టీం నిర్ణీత 16 ఓవర్లు ముగిసే సమయానికి 123/7 చేసి 39 పరుగుల తేడాతో ఓటమి చవి చుసింది. ఐ.యల్. పి.ఏ. ఓపెనింగ్ జోడి 58 పరుగుల భాగస్వామ్యం అందించి శుభరంభం ఇచ్చారు. మిడిల్ ఆర్డర్ బ్యాటర్స్ కుడా చేలరేగడం తో ఐ.యల్. భారీ స్కోర్ నమోదు చేసింది. అనంతరం ఐ.యల్. పి.ఏ.11 బౌలింగ్ విభాగం కట్టుదిట్టమైన బౌలింగ్ చేయడం తో ఐ.యల్. పి.ఏ. 11 భారీ విజయాన్ని నమోదు చేసింది. ఐ.యల్. పి.ఏ. 11 టిం లో ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కన్వీనర్ సినియర్ న్యాయవాది జనపరెడ్డి గోపి కృష్ణ మ్యాచ్ అడి, అద్భుతమైన ఫీల్డింగ్ తో ఆ కట్టుకున్నారు. విజేతలకు ఇన్స్ట్రక్టర్ నరేష్ కూమార్ ట్రోఫి ని అందించారు.